జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 149 విశాఖపట్నం గురువారం 25 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00




## చరిత్ర నుండి కాంగ్రెస్ పాఠాలు నేర్చుకోలేదు

### కాంగ్రెస్ మా సోదరిని ప్రయోగించింది..

### దేవుడే గుణపాఠం చెబుతాడు : సీఎం జగన్




తిరుపతి, జనవరి 24: కాంగ్రెస్ చెత్త రాజకీయం చేస్తోందని ఏపీ సీఎం జగన్ విమర్శించారు. కుటుంబాన్ని చీల్చి రాజకీయం చేస్తోందని ఫైర్ అయ్యారు. తిరుపతిలో ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న సీఎం జగన్.. ఈ కామెంట్స్ చేశారు. గతంలో తన బాబాయ్‌ను మంత్రిని చేసి కాంగ్రెస్ తమపై ప్రయోగించిందని చెప్పారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ మరోసారి సోదరని తన పైకి ప్రయోగించిందని పేర్కొన్నారు. దేవుడు వారికి గుణపాఠం చెబుతారన్నారు జగన్. ప్రజా వ్యతిరేకత ఉన్నందునే కొందరికి టికెట్లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన కూటమితోనే తమకి పోటీ అన్నారు. ప్రజలు తమవైపే ఉన్నట్లు భావిస్తున్నామన్నారు జగన్. చంద్రబాబు విషయంలో ప్రతీకారం అన్నది లేనే లేదని.. సీఐడీ దుర్వినియోగ ఆరోపణలు అర్థరహిత మన్నారు. ఏపీ అభివృద్ధి కోసమే కేంద్రంతో సఖ్యతగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇక ఏపీలో విద్యా సంస్కరణలపై సీఎం జగన్ కీలక కామెంట్స్ చేశారు. పేదరికం తొలగించేందుకు చదువుపై పెట్టుబడి పెట్టడం మినహా మరో మార్గం లేదన్నది తన బలమైన నమ్మకమన్నారు. నాణ్యమైన విద్య అందుకోవడం ప్రతీ ఒక్కరి హక్కు కావాలని చెప్పారు. గతంలో పేదలకు తెలుగు మీడియంలో బోధన జరిగేది, ధనిక పిల్లలు ఇంగ్లీషులో చదివేవారని.. ఆ పరిస్థితి తాము పూర్తిగా మార్చివేసి.. పేదలకు సైతం ఆంగ్ల విద్యను చేరువ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం బోధించేలా చేయరాదని విమర్శించే వాళ్ల పిల్లలు ఏ మీడియంలో చదువుతున్నారు? అని సీఎం ప్రశ్నించారు. పిల్లలకు ఈజీగా అర్థమయ్యేలా.. పాఠ్యపుస్తకాల్లో ఒక పేజీలో తెలుగు, మరో పేజీలో ఇంగ్లీష్ పెట్టినట్లు తెలిపారు. నాడు-నేడు తీసుకొచ్చి పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగు పరిచామన్నారు. 62వేల తరగతి గదులుంటే.. 40 వేల తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ టీవీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## అనకాపల్లి పేద ప్రజల గొంతుకగా నిలుస్తా

### ఎస్. వి. వి. రామచంద్రరావు






అనకాపల్లి (ప్రజాపాలన ప్రతినిధి): పేద వారికి ఇండ్లు ఇస్తామని చెప్పి ధనికులకు ఇండ్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ఎస్ వి వి రామచంద్రరావు ప్రశ్నించారు. ఇటీవలే ఆల్ తెలుగు ప్రజాపార్టీ ప్రోగ్రామ్ కన్వీనర్, బి సి ఇ ఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ వి వి రామచంద్రరావు మంగళ వారం అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కటికల శివభాగ్యరావు అనకాపల్లి ఎం ఎల్ ఎ సీటు కూడా కేటా యించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకా పల్లి లో పేదలకు అన్యాయం జరుగుతున్నా ఇక్కడి మంత్రి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అన్యాయం అన్నారు. కేవలం పది శాతం ఉన్న ధనిక వర్గాల వారే అన్ని పదవులు అలంకరించడం వల్ల అధిక సంఖ్యాకులైన పేదలకు అవకాశం లేకుండా పోతుందని, పేదల కోసం పుట్టిన పార్టీ ఆల్ తెలుగు ప్రజాపార్టీ అని, పుట్టిన ప్రతీ బిడ్డ పేరుపై లక్ష రూపాయల ఫిక్స్ డిపాజిట్ తమ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచామని, 46 ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల ముందుకు వస్తున్నామని, విద్య, వైద్యం ఉచితంగా ఇస్తామని, బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తామని తెలిపిన ఏకైక పార్టీ ఆల్ తెలుగు ప్రజాపార్టీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పాతూరి సత్యకృష్ణ, ఉండవల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర బి సి నాయకులు, నమ్మి అప్పారావు యాదవ్ రాష్ట్ర కన్వీనర్ (ATPP), చింతల కృష్ణ, విజయవాడ ఈస్ట్ నియోజక వర్గం, విజయవాడ, కాశీ శ్రీను, పండూరు, కాకినాడ రూరల్ ప్రెసిడెంట్, ఆల్ తెలుగు ప్రజాపార్టీ, పెంకే శివ, ఆల్ తెలుగు ప్రజాపార్టీ కాకినాడ జిల్లా ప్రెసిడెంట్, అనంతగిరి వెంకటేశ్వరరావు, ఆల్ తెలుగు ప్రజాపార్టీ, కార్యదర్శి, కాకినాడ జిల్లా, రాజాపు అప్పారావు జిల్లా అబ్జర్వర్, ఆల్ తెలుగు ప్రజాపార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే.. ఏర్పాట్లు పూర్తి

న్యూఢిల్లీ : గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించే కర్తవ్య పథ్ పరిసరాల్లో 14 వేల మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఈ వేడుకలకు 77 వేల మంది అతిథులు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. రిపబ్లిక్ వేడుకల నేపథ్యంలో ఢిల్లీని 28 జోన్లుగా విభజించామని చెప్పారు. ఈ జోన్లలో పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఇక హెల్ప్ డెస్కులు, ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవానికి హాజరయ్యే అతిథులు సమయానికి చేరుకోవాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. చెక్ పాయింట్ల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తామన్నారు. సోమవారం అయోధ్యలో రామమందిరం ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిన సంగతి తెలిసిందే. సంఘ విద్రోహ శక్తుల నుంచి అనేక బెదిరింపులు వచ్చినప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. ఇక రిపబ్లిక్ వేడుకలు కూడా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులు పూర్తి చేసిన మేఘా సంస్థ..




అమరావతి: ఏపీలో మూడు జిల్లాలకు జీవనధారగా నిలిచే వెలుగొండ ప్రాజెక్ట్.. రెండో టన్నెల్ కూడా పూర్తి అయింది. రికార్డ్ టైంలో రెండో టన్నెల్ బ్రేక్ త్రూ సాధించింది మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థ. వెలుగొండ ప్రాజెక్టులో రెండు టన్నెల్స్ నిర్మాణంలో చిన్న చిన్న పనులు మినహా పూర్తి అయినట్లేనని సంస్థ ప్రకటించింది. టన్నెల్ బోరింగ్ మెషిన్ ద్వారా రెండు టన్నెల్స్ నిర్మాణాన్ని ఎంఈఐఎల్ పూర్తి చేసింది. ప్రకాశం జిల్లా దోర్నాల సమీపంలోని కొత్తూరు నుంచి శ్రీశైలం ప్రాజెక్ట్ ఎగువ భాగంలోని కొల్లం వాగు వరకు రెండు టన్నెల్స్ తవ్వకం పనులను ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ చేపట్టింది. 2019 వరకు నత్తనడకన సాగాయి వెలుగొండ ప్రాజెక్ట్ పనులు. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక 2020లో కాంట్రాక్ట్ దక్కించుకున్న మేఘా సంస్థ.. తొలి టన్నెల్‌లో 3. 6 కిలోమీటర్ల పనులు.. 2021 జనవరి నాటికి.. 13 నెలల్లోనే.. పూర్తి చేసింది. ఆ తర్వాత.. రెండో టన్నెల్‌లో ఏడున్నర కిలోమీటర్ల పనులను కూడా చేపట్టిన ఎంఈఐఎల్.. విజయవంతంగా పూర్తి చేసింది.

## రాజ్యసభ ఎన్నికలకు వైసీపీ మాస్టర్ స్ట్రాటజీ..



అమరావతి: రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో మాస్టర్ స్ట్రాటజీని రూపొందిస్తోంది వైసీపీ. మూడు రాజ్యసభ స్థానాలలోనూ విజయం సాధించడంతో పాటు టీడీపీకి ఎలాంటి అవకాశం లేకుండా చేయాలన్నది ప్రణాళిక. ఎన్నికల వేళ పొరపాటున టీడీపీకి ఒక స్థానం వెళ్ళినా ఎన్నికల్లో అది తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుంది కాబట్టి టీడీపీకి అసలు పోటీ చేసే ఆలోచన కూడా లేకుండా చేయాలన్నదే వైఎస్సార్సీపీ ప్లాన్. ఏపీ నుంచి ఎమ్మెల్యే కోటాలో రాజ్యసభకు ఎంపికైన వైసీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీలో గెలిచి బీజేపీలో చేరిన సీఎం రమేష్, టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్‌ల పదవీకాలం ఈ ఏడాది ఏప్రిల్ 2తో ముగియనుంది. ఈ 3 రాజ్యసభ సీట్ల భర్తీకి ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల కానుంది. దీంతో మూడు సీట్లనూ చేజిక్కించుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది అధికార వైసీపీ. ఈ ఎన్నికల్లో పోటీ కోసం టీడీపీ కనీసం ఆలోచించకూడదన్న ప్రణాళిక రచిస్తోంది వైసీపీ. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 2021 ఫిబ్రవరిలో ఎమ్మెల్యే పదవికి గంటా శ్రీనివాసరావు రాజీనామా చేయగా ఇప్పుడు ఆమోదం తెలిపారు. అంతే కాదు టీడీపీ నుంచి వచ్చిన నలుగురు ఎమ్మెల్యేలు, జనసేన నుంచి వైసీపీకి వచ్చిన రాపాక వరప్రసాద్, వైఎస్సార్సీపీ నుంచి టీడీపీకి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలకు కూడా నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్యేలు నెల రోజుల సమయం అడిగినా వారం రోజుల్లోనే సమాధానం చెప్పాలని కూడా స్పీకర్ కార్యాలయం ఆదేశించింది. ఒక్కో రాజ్యసభ ఎంపీ విజయానికి 44మంది ఎమ్మెల్యేల ఓట్లు కావాలి. మూడు రాజ్యసభ స్థానాలకు 132 మంది ఎమ్మెల్యేల ఓట్లు కావాలి. ప్రస్తుతం వైసీపీకి 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వైసీపీ నుంచి గెలుపొందిన మేకపాటి శేఖర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి టీడీపీకి సన్నిహితంగా ఉంటుండటంతో వైసీపీకి అనుకూలంగా ఓట్లు పడే అవకాశం లేదు. దీంతో వైసీపీ ఎమ్మెల్యేల సంఖ్య 147కు తగ్గింది. ఎన్నికల ప్రక్షాళనలో భాగంగా 28 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు వైసీపీ మళ్లీ పోటీ చేసే అవకాశం కల్పించలేదు. వారిలో గుడివాడ అమర్ కు ప్రస్తుతానికి టికెట్ కేటాయించకపోయినా కచ్చితంగా పోటీ చేసే అవకాశం లభిస్తుంది. అలాగే శింగనమల ఎమ్మెల్యే పద్మావతి, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డితో పాటు పాయకరావు పేట ఎమ్మెల్యే బాబు రావ్ స్వయంగా రాజ్యసభ అభ్యర్థి కావడంతో ఆ నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీతోనే ఉంటారు.



## రిపబ్లిక్ డే ని అంబేడ్కర్ డే గా జరపాలి..: గుదే రాజారావు



బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 24: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిపబ్లిక్ డే గా జరుపుతున్న గణతంత్ర దినోత్సవాన్ని అంబేద్కర్ డేగా జరపాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు డిమాండ్ చేశారు. గుదే రాజారావు మాట్లాడుతూ 1947 వ. సంవత్సరం స్వాతంత్రం వచ్చిన భారతదేశం కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడి 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చిందన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం గా జరుపుతూ జనవరి 26న అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చిదనే విషయాన్ని ప్రజలకు చెప్పడం లేదన్నారు. అంబేద్కర్ గురించి ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా 76 ఏళ్లుగా భారతదేశాన్ని పరిపాలించిన అన్ని రాజకీయ పార్టీలు వివక్ష పాటించాయన్నారు. నవంబర్ 26 రాజ్యాంగ ఆమోద దినోత్సవం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జరపకపోవడంతో దళితుల ఆందోళన మేరకు 66 సంవత్సరాల తర్వాత 2016 నుండి మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ఆమోది దినోత్సవాన్ని జరపాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జరుపుతున్న ప్రభుత్వాలు రాజ్యాంగ అమలు దినోత్సవం గా కాకుండా గణతంత్ర దినోత్సవాన్ని రిపబ్లిక్ డే గా జరపటం అంబేద్కర్ పట్ల వివక్ష పాటించడమేనని రాజారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్రకుల మనువాద మతోన్మాద రాజకీయ పార్టీలకు దళితుల పట్ల స్వాతంత్ర్య నికి ముందు కనీస హక్కులు కూడా లేని భారత ప్రజల్ని మనుషుడిగా గుర్తించేలా రాజ్యాంగం రాసిన అంబేద్కర్ పట్ల మర్యాద లేదన్నారు. గాంధీ నెహ్రూల జయంతులు వర్ధంతిలు జరిపే ప్రభుత్వం, రాజ్యాంగ అమలు జరపకపోవడం అంబేద్కర్ పట్ల వివక్ష పాటించడమే అన్నారు. ప్రపంచ దేశాలలో కొన్ని చోట్ల రాజ్యాంగం కుప్పకూలిపోయిందని కానీ నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే అతిపెద్ద దృఢ లిఖితపూర్వ రాజ్యాంగంగా విరాజిల్లుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ కొచ్చర్ల వినయ్ రాజ్, అఖిలభారత గిరిజనులు సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల రాము అధ్వర్యంలో 8, 10వ వార్డులో కోనసాగుతున్న భవిష్యత్ కార్యక్రమం



గుడివాడ : టిడపి ఇంన్‌చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బుధవారం స్థానిక 8, 10వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మజా మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణా, రూరల్ మండలల అద్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు ఆరేపల్లి పాండు, వడ్డాది నాగరాజు,చుక్కా శేషు, చీకటి శేషుబాబు, దిలీప్,గొర్జిసూర్యనారాయణ శీలం తాతయ్య, ఆచంట గంగాధరరావు, యస్.సత్యనారాయణ, పడాల పూర్ణ, పల్లంట్ల షణ్ముఖ, టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నియోజవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు



గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర గుడివాడ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో బుధవారం ప్రారంభమయ్యాయి. క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లును ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ మురళికృష్ణ, వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీనులు క్రీడా పోటీలకు ప్రారంభించారు. ఈ సందర్బంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నందివాడ ,గుడ్లవల్లేరు. గుడివాడఅర్బన్ రూరల్ సంయుక్త జట్లు పోటీల్లో పాల్గొంటాయన్నారు. ఈనెల 27వ తేదీ వరకు పోటీలు జరుగుతాయన్నారు. మట్టిలోని మాణిక్యాలను గుర్తించాలనే లక్ష్యంతో సీఎం జగన్ ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎంతో విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ బాజీ, విద్యాశాఖ, క్రీడాశాఖల అధికారులు, పలు ప్రభుత్వ పాఠశాలల పిఇటిలు, పాల్గొన్నారు.

## ఘనంగా పరిటాల రవి వర్ధంతి

గుడివాడ : స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో బుదవారంపరిటాల రవి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పరిటాల రవి చిత్రపటానికి టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లో పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసామ్య వ్యవస్థ, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల భూ హక్కులు కాపాడిన పోరాటయోధుడు పరిటాల రవి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు మిక్కిలినేని రమేష్, లింగం చిట్టిబాబు, ఏసుపాదం, తదితరులు, పాల్గొన్నారు

# రాజకీయ విలువలు-నేటి రాజకీయం









విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయ విలువలు నేటి రాజకీయం అనే అంశంపై గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన దళిత శ్రీ శక్తి ఆధ్వర్యంలో సభ జరిగింది ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ఐఏఎస్, ముఖ్య వక్తలుగా డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఐఆర్ఎస్ వీఆర్ఎస్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షులు ,జేసు రత్నకుమార్ , రిటైర్డ్ జడ్జ్, యూనివర్సిటీ ప్రొఫెసర్ సరస్వతి అయ్యర్, రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్ సంధ్య అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గడ్డం తన అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ రాజ్యాంగ విలువలు ప్రకారం నేటి రాజకీయాలు ఉన్నాయా లేదా సరి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నవి ప్రధాన విలువలు చట్టబద్ధ పాలన అన్నారు. రిపబ్లిక్ అంటే ఒకప్పుడు ఉన్నటువంటి రాచరిక పాలనకు వ్యతిరేక పాలన ప్రజాస్వామ్య పాలన పద్ధతి అంటే అది గణతంత్ర పాలన అన్నారు. చట్టబద్ధ పాలనలో స్త్రీ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని అలా అలా చూసినప్పుడే సమాజంలో స్త్రీ ఒక శక్తిగా ఇరిగే అవకాశం కలుగుతుందని అన్నారు . ఏ రాష్ట్రంలో నైనా దేశంలోనైనా అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉంటే అరెస్టులు జరుగుతాయి అన్నారు. రాజ్యాంగ విలువలలో రెండవది ప్రజాస్వామ్య పాలన . చట్టసభల్లో అన్ని విషయాలు చర్చించి అందరి అభిప్రాయాలు తీసుకొనిచట్టాలు చేయాలి. కానీ ఈరోజు ఇష్టం వచ్చినట్లు చట్టాలు చేస్తున్నారు అభిప్రాయాలు తీసుకోవడం అసమ్మతిని గౌరవించడం అనేది లేకుండా పోయింది. ఏక వ్యక్తి పాలన రాచరికమే రాజ్యమేలుతుంది ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులు నిజాయితీపరులు అయిన వారే ఉండాలని, ఈరోజు ఎమ్మెల్యేలు 200 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారని, అలాంటివారికి ప్రజల సమస్యలతో పనిలేదని అలాంటి వారు రాజ్యాంగ విలువలతో పని చేయరు అని అన్నారు. ముఖ్యఅతిథిగా విచేసిన ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ మన హక్కులు తెలుసుకోకపోవడం వలన ఇంకా అణగారిన వారిగా ఉంటున్నామన్నారు. రాజ్యాంగం మనకు అందించే విలువల పట్ల బాధ్యత కలిగి పూర్తి అవగాహన ఉండాలి అన్నారు ఓటుని వినియోగించుకొనే రోజు చీకటి రోజు కాకుండా చూడాలి అని ఓటు హక్కును ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించుకోవాలని రాజ్యాంగాన్ని రక్షించుకునే పనిలో అందరూ గురుతర బాధ్యత స్వీకరించాలి అన్నారు. అనంతరం ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఐ ఆర్ ఎస్,( వి ఆర్ ఎస్ )మాట్లాడుతూ సమాన హక్కులు సాధించాలి అంటే అట్టడుగు ప్రజలలో చైతన్యం రావాలన్నారు. జేసు రత్నకుమార్ రిటైర్డ్ జడ్జి మాట్లాడుతూ జ్ఞానవంతులు నిశ్శబ్దంగా ఉంటే అజ్ఞానులు ఈ దేశాన్ని పరిపాలిస్తారని హక్కుల వినియోగించుకోకపోతే దేశంలోని వనరులను అనుభవించలేరన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజలందరూ సమానం కాదని చారిత్రాత్మకంగా చదువుకు సమానత్వానికి దూరంగా ఉంచబడ్డారని ఒంటికాలితో నడిచే దళితులు రెండు కాళ్ళతో నడిచే ధనికులకు పోటీ కుదరదన్నారు. 100% ఓటు హక్కుని ఉపయోగించుకొని మనం చైతన్యంతో ఉన్నప్పుడే మన జీవితాలలో మార్పు సాధ్యమవుతుందన్నారు. నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ సరస్వతి అయ్యర్ మరియు సంధ్య అంబేద్కర్ అనంతరం ప్రసంగించి రాజ్యాంగ విలువలను ఓటు హక్కు విలువను విచ్చేసిన మహిళా మణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెసి సంపత్ కుమార్ చేతుల మీదగా సంక్షిప్త రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించారు

# బాలికలను రక్షించుకుందాం.. వారి హక్కులను కాపాడుదాం




శేకూరు 24 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా, శేకూరు గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీ మరియు లిబాలికలను రక్షించుకుందాం – వారి హక్కులు కాపాడుదాం పోస్టర్ ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ మాతంగి శ్యామల మాట్లాడుతూ బాలికలందరూ బడిలో ఉండేలా చూడాలని, నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న వివక్ష, వేధింపులు అరికట్టాలని, బాలికల రక్షణ, వారి హక్కుల కోసం అందరం కలిసి పని చేయాలని, ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు బాలలకు అందే విధంగా చూడాలని కోరారు. క్రాఫ్ కో–ఆర్డినేటర్ జి. వెంకయ్య మాట్లాడుతూ ప్రతి బాలిక విజ్ఞానం మరియు విద్యతో సాధికారత సాధించాలని, సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతులను తొలగించాలని, బాలిక విద్య, ఆరోగ్యం మరియు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతపై గ్రామంలో కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,నేటి సమాజంలో బాలికలపై వివక్ష, వేధింపులు మరియు బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని, బాలికలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి అవగాహన ఉండాలని, బాలికలపై నేరాలు జరిగినప్పుడు, వారి రక్షణ కోసం రక్షణ యంత్రాంగాలకు డయల్ 100 పోలీస్ వారికి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మరియు 181 ఉమెన్ హెల్ప్ లైన్ కి ఫిర్యాదు చేయాలని కోరారు. క్రాఫ్ స్టాఫ్ శైలు, గ్రామ వాలంటీర్స్, డ్వాక్రా మెంబర్స్ మరియు బాలికలు పాల్గొన్నారు.

## నిజం గెలవాలి పర్యటనలో భాగంగా బాధిత కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి



కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 24: నిజం గెలవాలి పేరుతో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి చంద్రబాబు అక్రమ నిర్బంధం తట్టుకోలేక అసువులు బాసిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తున్న విషయం విధితమే బుధవారం జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామానికి చెందిన పడాల వీరబాబు చంద్రబాబు అక్రమ నిర్బంధం తట్టుకోలేక ప్రాణాలు అర్పించారు. వారి భార్య మహాలక్ష్మి, పిల్లలు జ్యోతి, హర్షితలను వారి కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించి 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తానని మీ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ముందుగా మధురపూడి విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ, నిమ్మకాయల చినరాజప్ప, జిఎంసి హరీష్, ఆదిరెడ్డి వాసు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, టిడిపి నాయకులు దాసరి తమన్న దొర, ఈ కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మీదేవి, జ్యోతుల అనీష్ నెహ్రూ, జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహన్ రావు, మంగ రౌతు రామకృష్ణ, చదరం చంటిబాబు, నియోజవర్గంలోని క్లస్టర్ ఇంచార్జిలు, నాలుగు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా కమిటీ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే ఎస్టీల అభ్యున్నతి



పర్చూరు, జనవరి 24, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీతోనే ఎస్టీల అభ్యున్నతి సాధ్యమవుతుందని, ఎస్టీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో, పర్చూరు ఇందిరా కాలనీకి చెందిన 40 ఎస్టీ కుటుంబాల వారు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో, తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుంచి, ఎస్టీలు వెన్నెముకగా ఉన్నారన్నారు. ఎస్టీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించిన ఘనత, తెలుగుదేశం పార్టీ దేనన్నారు. ఎస్టీల అభ్యున్నతి కోసం, తెలుగుదేశం పార్టీ ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసేందుకు, మేనిఫెస్టో రూపొందించిందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ఎస్టీలందరికీ పక్కా ఇండ్లు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపడతానన్నారు. ఎస్టీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా, రానున్న తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

ఏలూరి సమక్షంలో వాలంటీర్లు చేరిక.

ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పర్చూరుకు చెందిన ముగ్గురు వాలంటీర్లు దామచర్ల నాగరాజు, మూకిరి కోటేశ్వరరావు, కుంభ రాజా లు తెలు గుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి, సాదరంగా ఆహ్వానించారు. అలాగే మరో 35 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో దామచర్ల లింగేశ్వరరావు, దామచర్ల నాగరాజు, జయంపు రమణయ్య, రావూరి నాగరాజు, రావూరి రామాంజనేయులు, ఏకశిరి కలగయ్య, రావూరి ఏడుకొండలు, పాలపర్తి కోటేశ్వరరావులతో పాటు పార్టీలో చేరారు.

ఘనంగా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలను, ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో, క్యాంపు కార్యాలయంలో,అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి భారీ కేక్ కట్ చేసి, నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, యువనేత నారా లోకేష్ భావితరాల ఆశాజ్యోతి అని, పార్టీ కార్యకర్తలకు, సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, అందరికీ కుటుంబ పెద్దగా పేరు ప్రఖ్యాతులను తెచ్చుకున్నారన్నారు. నేటి తరం యువతకు లోకేష్ ఒక రోల్ మోడల్ గా నిలిచారన్నారు.

ముందస్తుగా...ఏలూరి జన్మదినోత్స వ వేడుకలు.

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, ముందస్తు గా మార్టూరు తెలుగు మహిళా ఆధ్వర్యంలో, జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయానికి, మార్టూరు మండల పరిధిలోని తెలుగుమహిళలు పెద్ద ఎత్తున హాజరై, ఎమ్మెల్యే ఏలూరిచే కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు రమాదేవి, పార్లమెంటు మహిళా అధికార ప్రతినిధి రాధా, విజయ రుక్మిణి, భూలక్ష్మి, ఝాన్సీ, ముంతాజ్, సుజాత నాగలీల, కుమారి, మరియమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి నిరసన తెలిపిన జనసేన నాయకులు

అవనిగడ్డ ప్రజా పాలన ప్రతినిధి ( మోపిదేవి) సమస్యల పైనచర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ ఇచ్చి సంవత్సరం అవుతున్నా, పరిష్కారం కాకపోవడంతో కేక్ కట్ చేసి నిరసన తెలియజేశారు. బుధవారం మండల పరిధిలోని ఉత్తర సిరివొల్లంక, నాగాయతిప్పా, బొబ్బర్లంక గ్రామాలలో ఇసుక,బుసుక అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, రావివారి పాలెం లో ఎస్టీ లేఔట్ లో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని అర్జీ ఇచ్చి, సంవత్సరకాలం అవుతున్నప్పటికీ చర్యలు తీసుకోలేదని అన్నారు. అనంతరం ఎమ్మార్వో తో మాట్లాడి చర్యలు తీసుకోకపోయినట్లయితే న్యాయపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్పూరి ఠాగూర్ కు భారతరత్న ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేసిన నాయి బ్రాహ్మణ సంఘం

నందిగామ జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి: బీహార్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కర్పూరి ఠాగూర్ కు కేం ద్ర ప్రభుత్వం భారతరత్నకు ఎంపిక చేసి నందుకు భా రతదేశ ప్రధాని మోదీకి నందిగామ నాయి బ్రాహ్మణ సంఘం అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ బీహార్ కు రెండు సార్లు ముఖ్యమంత్రిగా సేవలం దించి బీహార్ లో ఓబి సి రాజకీయాలకు నాంది పలికారన్నారు విద్యార్థిగా క్విట్ ఇండియా స్వతంత్ర ఉద్యమం లో పోరాటంలో జైలు కు కూడా వెళ్లారు దేశ అత్యు న్న త పురస్కారం పొం దిన 49వ వ్యక్తి నాయకత్వ దార్శ నికతతో చెర గని ముద్ర వేశారన్నారు.

## రాయలసీమ సూర్యుడు పరిటాల రవి మాజీ ఎమ్మె ల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం కాకాని నగర్ నందు బుధవారం నాడు పరిటాల రవీం ద్రవర్ధంతి సందర్భంగా పట్టణ తెదేపా కౌన్సిలర్లు తెదే పా నేతల బృందంతో కలిసి మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో ఆయ న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించా రు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపేదల పక్షాన నిలిచి పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను ప్ర సాదించిన వ్యక్తి పరిటాల రవీంద్ర అన్నారు ఈ కార్య క్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## కొండాలమ్మ హుండీ ఆదాయం 28లక్షల 88వేలు



గుడ్లవల్లేరు ప్రజాపాలన : గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న కొండలమ్మ అమ్మవారి దేవస్థాన హుండీ బుధవారం లెక్కించగా 65 రోజులకు 28లక్షల 88వేల 50రూపాయలు వచ్చినట్లు తనిఖీ అధికారిగా వచ్చిన గొడవర్రు గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి Ch.V. సుబ్రహ్మణ్యం, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు చెప్పారు. కొండాలమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి (గోపి) మరియు సభ్యులు పామర్తి వెంకటస్వామి, కొమ్మనబోయిన రవిశంకర్, గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది సమక్షములో హుండీ తెరిచి లెక్కించినట్లు 65 రోజులకు గాను నోట్లు ద్వారా 27,51,586 రూపాయలు మరియు చిల్లర ద్వారా 1,36,464 రూపాయలు వెరసి మొత్తము 28 లక్షల 88వేల 050 రూపాయలు వచ్చిందని తెలిపారు. సదరు హుండీ లెక్కింపు కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సేవా సమితి మరియుదేవస్థానసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేతాజీ.- ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



చీరాల, జనవరి 24, ప్రజాపాలన : స్వతంత్ర భారతావనే లక్ష్యంగా పోరాడి, దేశం కోసం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ప్రాణత్యాగం చేసి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, నేతాజీ సేవా సమితి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చుండూరి కృష్ణమూర్తి, పవని భాను చంద్ర మూర్తి లు అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా, పేరాల చిన్న రథం కూడలిలో ఉన్న నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళుర్పించారు.నేతాజీ స్ఫూర్తి ప్రదాత అని, వారి ఆశయాలకి అనుగుణంగా సేవలని కొనసాగిస్తామన్నారు. కార్య క్రమంలో సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుండూరి కృష్ణమూర్తి, పవని భానుచంద్రమూర్తి, సమితి సభ్యులు అంబటి పుష్పరాజు, మణి బాబు, నరేష్, దివేన్, అన్నంరాజు సుబ్బారావు, సంకా చంద్రమౌళి, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పేరుతోడ్వాక్రాలను మోసం చేస్తున్న జగన్: మండలి రాజా

అవనిగడ్డ ప్రజా పాలన :-ఆసరా పేరుతో డ్వాక్రా మహిళలను మోసం చేయడానికి మరొకసారి ప్రయత్నం చేస్తున్నట్లు జగన్ ఉన్నారని, మహిళలను నట్టేట ముంచారని తెలుగుదేశ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్ ( రాజా) అన్నారు.నా అక్క, చెల్లెమ్మలు అంటూ మరోపక్క నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలుఅంటూ మరో ప్రక్క ప్రయత్నం చేస్తున్నారుఅని జగన్ ని ఎద్దేవా చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతం పెంచమని 42 రోజులు అంగన్వాడీలు రోడ్డెక్కితే పోలీసులతో, రోడ్డు వెంట ఈడిపిస్తాడా, కొట్టిస్తాడా అన్నారు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని నా అక్కా చెల్లెమ్మలు అంటాడు జగన్ అన్నారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉన్నదన్నారు.చంద్రబాబు హయాంలో 1.14 కోట్లు ఉన్న డ్వాక్రాలకు79లక్షల మందికి ఆసరా ఇస్తున్నాడని గుర్తు చేశారు. తెలుగుదేశం హయాంలో 5 లక్షల వరకు 0 వడ్డీకే రుణాలు ఇచ్చారని అన్నారు. మరల అధికారంలోకి వస్తే 10 లక్షలు డ్వాక్రాలు ఇస్తానని చెప్పడం హాస్య స్పదంగా ఉందన్నారు. వయసు మళ్లిన తర్వాత పని చేసుకోలేని పరిస్థితుల్లో డ్వాక్రా మహిళలు దాచుకున్న 2,118కోట్లు దారి మళ్లించారని అన్నారు. ఉన్నత చదువుల కోసం ఎస్సీ, ఎస్టీ మహిళలకు 800 కోట్లు ఇస్తే ఆ పథకాన్ని రద్దు చేశారని అన్నారు.45 సంవత్సరాల పెన్షన్ ఏమైందని అన్నారు.30-06-2014 నాటికి చంద్రబాబు హయాంలో డ్వాక్రాలు 13,655 ఉన్నాయన్నారు.2018-2019లో పసుపు కుంకుమ క్రింద 10,000 కోట్లు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నాగయలంక మండల ప్రెసిడెంట్లు యాసం చిట్టిబాబు, మెండు లక్ష్మణరావు, పరిశే చలపతిరావు , బండే రాఘవ, గుత్తికొండ ప్రసాద్, ఘంటసాల రాజమోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: వైసిపి చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్



చీరాల, జనవరి 24, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గంలో, సోమవారం జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రను, దిగ్విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ, పిలవగానే మా మీద అభిమానంతో, చీరాలకు విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున కి, రాజ్యసభ సభ్యు లు, బాపట్ల జిల్లా అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ కి, ఎంపి నందిగం సురేష్ కి, ఎమ్మెల్సీ పోతుల సునీతకి, రాష్ట్ర అధికార ప్రతినిధి యన మల నాగార్జున యాదవ్ కి, వైసీపీ సీనియర్ నాయకులు అమృతపాణికి, ఇతర నాయకులకు, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు.అంతే కాకుండా సామాజిక సాధికారిక బస్సుయాత్రను విజయవంతం చేసిన, చీరాల నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్త లకు, కరణం అభిమానులకు, ముఖ్యంగా కార్యక్రమం మొదటి నుండి చివరి వరకు, వ్యయ ప్రయాసల కోర్చి పనిచేసిన పాత్రికేయమిత్రులకు, సోషల్ మీడియా మిత్రులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం ఇంత ప్రశాంతంగా జరగడానికి సహ కరించిన, చీరాల డిఎస్పీ ప్రసాదరావు కు, ఒకటవ పట్టణ, రెండవ పట్టణ, రూరల్, అద్దంకి సి.ఐ.లు శేషగిరిరావు, సోమశేఖర్, సత్యనారాయ ణ, కృష్ణయ్య, ఎస్.ఐ.లకు, ఇతర పోలీసు సిబ్బందికి, మునిసిపల్ సిబ్బందికి, శానిటేషన్ సిబ్బంది కి ప్రత్యేకధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ, నేను రోడ్డు ప్రమాదంలో గాయపడి, మళ్ళీ తిరిగి నియోజకవర్గంలోకి వచ్చిన వెంటనే, సామాజి క సాధికారిక బస్సుయాత్రను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రెండురోజుల ముందుగా తెలియపరిచినప్పటికి, కార్యక్రమాన్నివిజయవంతం చేశారన్నారు. నా మీద నమ్మకంతో, పిలవగానే అందరూ వచ్చారని మీ ప్రేమ ఆదరణ, అభిమానాలు వెలకట్టలేనివన్నారు. ఎప్పటిలానే భవి ష్యత్ లో కూడా చీరాల అభివృద్ధికి, చీరాలలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తానని అన్నారు.చీరాల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేసి, జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని పిలుపు నిచ్చారు.

## హెటిరో డ్రగ్స్ క్యాంపస్ సెలక్షన్స్‌లో 33మంది సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక



చీరాల, జనవరి 24, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసికళాశాలలో, ప్రముఖ ఫార్మాచ్యుటికల్‌కంపెనీ హెటిరో డ్రగ్స్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో, 33మంది సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామ కృష్ణారావు, కరస్పాడెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలియజేశారు.సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి, చీరాలలో 2007లో స్థాపించబడి, ఫార్మసి కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి గుర్తింపు, ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ వారి గుర్తింపు, జవ హర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటి, కాకినాడ వారి గుర్తింపు పొంది, ప్రముఖ ఫార్మసీకళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. కళాశాలలో చదివిన విద్యార్థులలో, అధికశాతం విద్యార్థులు, వివిధ బహుళజాతి సంస్థలలో, అత్యుత్తమ వేతనాలతో ఉన్నత ఉద్యోగాలను సాధి స్తున్నారన్నారు. కళాశాలలో హెటిరో డ్రగ్స్ కంపెనీ వారి క్యాంపస్ ఇంటర్వ్యూలకు, 77మంది కళాశాల విద్యార్థులు హాజరుకాగా, అందులో 33మంది విద్యార్థులు ఎంపికైనట్లు, కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలియజేశారు. బి.ఫార్మసి ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 22 మంది, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి నుండి 11 మంది మెకానికల్ ఇంజినీరింగ్ బ్రాంచ్ విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.ఎంపికైన ప్రతివిద్యార్థికి, రు.3.02లక్షల వార్షిక వేతనం, ఇతర అలవెన్సులు లభిస్తాయని, కళాశాల ప్రాంగణఎంపికల విభాగ అధికారి యన్.పూర్ణచంద్రరావు తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు, అక్రిడిటేషన్స్ డైరక్టర్ డాక్టర్ సి.సుబ్బారావు, అడ్మి నిస్ట్రేషన్ మేనేజర్ ఆర్.వి.రమణమూర్తి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## బాపట్ల వైసీపీ సీటు నాదే.. గెలిచేది నేనే అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే కోన రఘుపతి



బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 24: పార్టీ వీడి వెళుతున్న నాయకుల్ని ఎందుకు తన దారిలోకి తెచ్చుకోవడం లేదు. ఈ డైలాగులతో గతంలో ఏ ఎమ్మెల్యే అయినా ఫ్లెక్సీలు పెట్టుకున్నారా.. ఇది మీకు సిగ్గుచేటు కాదా.సీటు నాదే అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే పేరు ఇప్పటివరకు విడుదలైన ఏ జాబితాలో ఎందుకు లేదు..పదేపదే తాడేపల్లి ప్యాలెస్ వెళ్లి ముఖ్యమంత్రి జగన్ ను ఎందుకు కలుస్తున్నట్టో.బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి ప్రజలు ఆశించిన స్థాయిలో జరగలేదు.వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన బలపరిచిన అభ్యర్థే బాపట్ల ఎమ్మెల్యే గా గెలుస్తారు.జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయ కర్త నామన వెంకట శివనారాయణబి

## నేడు విజయవాడ ఎం.పి కేశినేని నాని విస్సన్నపేట రాక

విస్సన్నపేట,ప్రజాపాలన ప్రతినిధి : ఎన్.టి.అర్ జిల్లా విసన్నపేట మండలం కొండపర్వ గ్రామం గట్టు వద్ద గల మల్లయ్య స్వామి గుడి దగ్గరకు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని తిరువూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాసు గురువారం ప్రత్యేక పూజలు చేయనున్నట్లు విస్సన్న పేట టౌన్ అధ్యక్షులు నెక్కలపు కుటుంబ రావు తెలిపారు. అనంతరం భారీ ర్యాలీగా తిరువూరు వెళ్లి తిరువూరు లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.మండల, పట్టణ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు, సానుభూతిపరులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ప్రమాదభరితంగా మారిన గోకవరం ఠాణా సెంటర్ వంతెన



గోకవరం ప్రజా పాలన జనవరి 24 : గోకవరం గ్రామంలోని ఠాణా సెంటర్ వద్ద గల వంతెన ప్రమాదకరంగా మారడంతో ఈ వంతెన మీద ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న చికెన్ సెంటర్ నుండి వచ్చిన వ్యర్థాలను కాలువలో పడ వేయడానికి అనుకూలంగా ఉన్న వంతెన పైనున్న రాళ్లను తొలగించి ఉపయోగించుకుంటున్నారు .ఈ రాళ్ళను గమనించకుండా ఎవరైనా ఈ స్థలంలో ఆదమరచి ప్రయాణిస్తే కాలవలో పడే ప్రమాదం ఉంది .ఎలిమెంటరీ స్కూల్ కి వెళ్లే పిల్లలు ఈ మార్గం ద్వారానే వెళ్తారు. ఈ వంతెన మీద వాహనాలు రద్దీగా తిరుగుతున్నాయి. మోటార్ బైకులు వేల సంఖ్యలో వెళ్తూ ఉంటాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ప్రాణా



పాయ పరిస్థితులు కూడా ఏర్పడవచ్చు .ప్రమాదం జరిగిన తర్వాత అయ్యో అనుకున్న కంటే ముందుగా సంబంధిత అధికారులు వివిధ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ వంతెనకు ఉన్న రంధ్రాలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు. సంబంధించిన వంతెన పై ఆర్ అండ్ బి శాఖకు చెందిన హైవే అధికారులు ఫిర్యాదు చేసినప్పటికీ వారెవరు పట్టించుకోవడంలేదని కావున ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ వంతెనకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

# యువతకు స్ఫూర్తి టిడిపి యువనేత నారా లోకేష్

### తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత,చేనేత ప్రముఖులు మునగపాటి బాబు



వేటపాలెం, జనవరి 24, ప్రజాపాలన : రాష్ట్ర భవిష్యత్తుకు ఆశాజ్యోతి, తండ్రికి తగ్గ తనయునిలా, ప్రజాసేవలో నిమగ్నమై, యువగళం రథ సారధిగా, నేటి యువతకు స్ఫూర్తి ప్రదాతగా, చరిత్ర తిరగ రాసిన ఘనత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ కే దక్కుతుందని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, చేనేత ప్రముఖులు మునగపాటి వెంకటేశ్వరరావు(బాబు) అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను, మునగపాటి బాబు ఆధ్వర్యంలో, పండుగ వాతావరణంలా అత్యంత ఘనంగా నిర్వహించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, టిడిపి సీనియర్ నేత, మునగపాటి బాబు స్వయంగా,భారీ కేక్‌ను కట్ చేసి, నాయకులకు,కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు.అనంతరం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, పండ్లు పంపిణీ చేశారు.తొలుత వేటపాలెం వెంకటేశ్వరస్వామి దేవాలయం లోనూ, ఇతర పలు దేవాలయాల్లో, నారా లోకేష్ అష్టై శ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, కేంద్ర స్థాయిలో కూడా నారా లోకేష్ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత మునగపాటి బాబు మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర ద్వారా, యావత్తు తెలుగుజాతిని కదిలించి, నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ధైర్యంగా పోరాడే విధంగా, స్ఫూర్తిని కలిగించిన మహోన్నత వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. యువగళం పేరుతో యువత గురించి మాత్రమే కాకుండా,జగన్ ప్రభుత్వంలో భవిత లేకుండా పోతున్న ప్రజ లకు, ఒక మార్గం చూపారన్నారు. యువగళం పాదయాత్ర ఫలితాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తున్నాయన్నారు.జగన్ ప్రభుత్వంలో ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేయడం, ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను హరించడం లాంటి, భయానక వాతావరణంలో బ్రతికిన ప్రజల గుండెల లో లోకేష్ ధైర్యాన్ని నింపి, యువతలో స్ఫూర్తిని కలిగించి ఉత్తేజాన్నిచ్చారన్నారు. నేడు రాష్ట్రంలో ప్రజలందరూ ధైర్యంగా మాట్లాడ గలుగుతు న్నారంటే, అది లోకేష్ పోరాట పటిమ వలన మాత్రమే నన్నారు.

రానున్న ఎన్నికలలో యువతకు ఉజ్జ్వలభవిష్యత్ కల్పించడానికి, తెలుగుదేశం-జనసేన పార్టీల కూటమితో ప్రభుత్వం ఏర్పడుతుందని, సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తార న్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 25, జనవరి 2024

# మోదీకి రాముడు, ఆమ్ ఆద్మీకి ఎవరు?

అయోధ్యలో సోమవారం రామమందిరంలో జరిగిన శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ భారతదేశ స్వాతంత్ర్యానంతర చరిత్రలో ఒక కీలక ఘట్టంగానే భావించాలి. 1992 డిసెంబర్ 6న పి.వి.నరసింహారావు హయాంలో జరిగిన బాబ్రీ మసీదు కట్టడ విధ్వంసపు తార్కిక ముగింపు 2024 జనవరి 22న జరిగింది. ఈ మధ్యకాలం అంతా భారతీయ జనతా పార్టీ చారిత్రక ప్రయాణం ఒక శిఖరాధిరోహణగా చెప్పవచ్చు. 1991లో 89 సీట్లున్న బీజేపీ ఆ తర్వాత దినదిన ప్రవర్ధమానమవుతూనే వచ్చింది. పదేళ్ల పాలన ముగింపు జరుగుతున్న సమయంలోనే ఈ ప్రాణ ప్రతిష్ట జరగడం యాచ్ఛికం కాదు. ప్రజల దృష్టి మరోవైపు మళ్లకుండా ఉండేందుకు జరిగిన ప్రయత్నంలో భాగంగానే ఈ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమయింది. బీజేపీ నేతలు ఊహించిన విధంగానే దేశంలో ప్రజలు ఈ ఘట్టానికి పెద్ద ఎత్తున ప్రతిస్పందించారు. వాడవాడలా ప్రజలు శ్రీరాముడి పట్ల తమ భక్తి శ్రద్ధలు చాటుకున్నారు. ఈ ఘట్టాన్ని విస్మరించాలనుకున్న వారు కూడా విస్మరించలేకపోయారు. ఒక భావోద్వేగం దేశమంతటా వెల్లివిరిసినట్లు కనిపించింది. దేశమంతటా కాషాయ పవన ప్రభంజనం వీచిందేమో అనిపించింది. ఈ క్రమంలో రాహుల్ భారత్ జోడో న్యాయయాత్ర గురించి వార్తలు గాలిలో కొట్టుకుపోయాయి. తమ వార్తలు ఎక్కడున్నాయో ప్రతిపక్షాలు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ప్రజలు భక్తి శ్రద్ధలు ప్రకటించినంత మాత్రాన దేశంలో భారతీయ జనతా పార్టీకి తిరుగులేదని భావించడం సరైనదా? బీజేపీ ఈ ఘట్టాన్ని రాజకీయాలకు, ఎన్నికల్లో విజయానికి ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తుందన్న విషయం ఆ పార్టీ వారు కూడా కాదనలేరు. కొంతకాలంగా బీజేపీ నేతలందరూ మందిరాల చుట్టూ తిరుగుతూ వాటిని ప్రక్షాళనం చేస్తున్నారు. శ్రీరామజన్మభూమి ఆలయంలో రామ్ లల్లా విగ్రహం ప్రతి ఫ్రేమ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కనపడేలా ప్రత్యక్ష ప్రసారాలు జరిగాయి. ఆ కార్యక్రమం తర్వాత మోదీ దృష్టిని ఆకర్షించేందుకు రాజకీయ నాయకులు, ముఖేశ్ అంబానీ వంటి వ్యాపారవేత్తలు, అమితాబ్ బచ్చన్ వంటి సినీనటులు, సాధ్వీ రితంబర, వీరభద్రాచార్య వంటి యోగి పుంగవులు, ఇంకా ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు ఉత్సుకత ప్రదర్శించారు. మోదీని రాజర్షి అని, ఒక భగవదంశ అని సాధువులు కొనియాడారు. ఇక రానున్నది రామరాజ్యమే అని ఒక సాధువు ప్రకటించారు. దేశంలో ఒక బలమైన అధికార వ్యవస్థ చుట్టూ మతం, రాజకీయం, వ్యాపారం సంఘటితం కావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. గతంలో రాచరిక వ్యవస్థలోనూ ఇవే లక్షణాలు కొనసాగాయి. ఈ వ్యవస్థను ఎదుర్కోవడం అంత సులభమేమీ కాదు. మోదీ పూజ చేయడంతో పాటు పలువురి దృష్టిని ఆకర్షించిన మరో దృశ్యం ఆయన ప్రాణప్రతిష్ఠ చేస్తున్న సమయంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ ఆయన పక్కనే నిలుచుని పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు ఉన్న అనేక అనుబంధ సంస్థల్లో భారతీయ జనతా పార్టీ ఒకటి. అందువల్ల మోదీ ప్రాణప్రతిష్ఠ చేస్తున్నారంటే ఆ కార్యక్రమాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాత్రమే ఆయన ద్వారా చేయిస్తూ ఉండాలి. అక్కడకు వచ్చిన సాధువుల్లో అత్యధికులు ఆర్‌ఎస్‌ఎస్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్నవారే. అందువల్ల ఇది ఒక గురువు మరో శిష్యుడితో చేయిస్తున్న కార్యక్రమంగానే భావించాలి. భాగవత్‌ను పక్కన ఉంచుకోవడం ద్వారా ఒక బలమైన సంస్థ తన వెనుక ఉన్నదన్న సంకేతాన్ని మోదీ ప్రపంచ వ్యాప్తంగా పంపారు. నిజానికి బాబ్రీ మసీదు కట్టడం కూల్చివేయడం కూడా ఆర్‌ఎస్‌ఎస్ ఒక పద్ధతి ప్రకారం నిర్వహించింది. ఆ రోజు సర్ సంఘ్ చాలక్ సుదర్శన్ జీ శిలాన్యాస్ దగ్గరుండి నిర్వహించారు. ఈ రోజు మరో సంఘ్ చాలక్ శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రదిష్ఠను దగ్గరుండి మరీ చేయించారు. ఈ కార్యక్రమం తర్వాత రామజన్మభూమికి సంబంధించిన సానుకూల వాతావరణం వేడి తగ్గకుండా ఉండేందుకు సంఘ్ పరివార్ సంస్థలన్నీ మరో రెండు, మూడునెలల్లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మోదీ గెలుపునకు ఉధృతంగా పనిచేస్తాయనడంలో సందేహం లేదు. సంఘ్ పరివార్‌లో పలువురు పెద్దలు అంతర్గతంగానైనా మోదీ వ్యవహార శైలిని విమర్శించేవారు. కాని ఇప్పుడు ఆ విమర్శలను వారు పక్కన పెట్టక తప్పదు. నిజానికి 1950వ దశకంలో గోల్వాల్కర్ ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘ్ చాలక్‌గా ఉన్న కాలంలో తొలి రోజుల్లో రాజకీయ పార్టీల పట్ల ఏహ్యాభావంతో ఉండేవారు. మన సాంస్కృతిక ఆధ్యాత్మిక వారసత్వ సంపదను పునరుద్ధరించడానికి రాజకీయాలు అవసరం లేదని, రాజకీయాల్లో ఉన్న పోటీ తత్వంలో విచ్ఛిన్నకర స్వభావం వల్ల తమ లక్ష్యానికి విఘాతం కలుగుతుందని ఆయన భావించారు. అధికార రాజకీయాల వల్ల ఆ రాజకీయాల్లో ఉన్న వారిపై అనైతిక ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు. అలాంటి గోల్వాల్కర్ భావసారూప్యం గల రాజకీయ వేదిక ఏర్పాటు చేయడం అవసరమని భావించినందువల్లే తొలుత జనసంఘ్, తర్వాత బీజేపీ ఏర్పాటుకు వీలు కలిగింది. ఇప్పుడు అధికార రాజకీయాలు ఎంత కలుషితమైనా, ఎంత అనైతికమైనా పట్టించుకోగలిగిన స్థితిలో సంఘ్ పెద్దలూ లేరు. అధికార రాజకీయాల్లో వారూ భాగమయ్యారు. రామమందిర దర్శనంతో పాటు మోదీ విశ్వరూప సందర్శనం కూడా కలిసి మెలిసి సాగుతాయి. వ్యక్తి ఆరాధన పెంచారని ఇందిరాగాంధీని విమర్శించిన వారే మోదీ ఆరాధనను తార స్థాయికి తీసుకువెళుతున్నారు. రానున్న మూడు నెలల్లో కోటి మంది రామమందిరాన్ని దర్శిస్తారని బీజేపీ నేతలు భావిస్తుండగా, రెండో రోజునే 3 లక్షల మందికి పైగా దర్శించుకోవడం గమనార్హం. జో రామ్ కో లాయే హై హమ్ ఉన్ కో లాయేంగే' (రాముడిని తీసుకువచ్చిన వారినే మేము అధికారంలోకి తీసుకువస్తాం) అని కన్హయ్యా మిట్టల్ పాడిన పాట ఇప్పటికే ఉత్తరాదిన విస్తృతంగా ప్రచారమవుతోంది. కాంగ్రెస్ బీజేపీతో అయితే రాజకీయంగా పోరాడగలదు కాని శ్రీరాముడితో ఎలా పోరాడగలదు?' అని మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు ఎప్పుడో ప్రశ్నించారు. 2014లో నరేంద్రమోదీ తొలిసారి దేశ రాజకీయాల్లో అడుగుపెట్టినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల వ్యతిరేకతపైనే దృష్టి సారించారు. 2019లో ఆయన తన ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను తట్టుకునేందుకు పుల్వామా, బాలాకోట్ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి జాతీయ వాదాన్ని ఎన్నికల్లో ప్రధానాంశంగా మార్చారు. ఈ అయిదేళ్లు ఆయన ఎంత అభివృద్ధి గురించి మాట్లాడినా జాతీయవాద తీవ్రతను క్రమక్రమంగా పెంచుతూ వచ్చారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశారు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# మూడేళ్లుగా పోరాడుతున్న చిరుద్యోగులు

ముఖ్యమంత్రి హామీ బోర్డు తీర్మానం కోర్టు ఆదేశాలు ఇవేవీ అమలు కానపుడు నోరులేని పేదవారు ఏం చేయాలి? 'మీరిచ్చిన హామీలు అమలు చేయండి. మహాప్రభో ' అంటూ 3 సంవత్సరాల 2 నెలలుగా వంతుల వారీగా కడుపు మాడ్చుకుని దీక్షలు చేస్తున్నారు. అయినా ఏలికలకు మనసు కరగటం లేదు. యాభై ఆరు నెలల జగన్మోహన్ రెడ్డి పాలనా కాలంలో 38 నెలలుగా నిరాహార దీక్షలు చేస్తున్న చిరుద్యోగుల సంగతి రాష్ట్రంలో చాలా మందికి తెలియదు. వీరు చేస్తున్న పోరాటం, వారి పట్టుదల విస్మయం కల్గిస్తుంది. కేవలం 150 మంది కార్మికులు సాగిస్తున్న పోరాటానికి తిరుపతి నగరంలో సంఘీభావం వెల్లువెత్తుతున్నది. తిరుమల-తిరుపతి దేవస్థానం (టిటిడి)లో దశాబ్దాలుగా పని చేస్తున్న అటవీ కార్మికులు కోరుతున్న కోర్కెలు చాలా చిన్నవి. ముఖ్యమంత్రి హామీ, టిటిడి బోర్డు తీర్మానం, కోర్టు ఆదేశాలు అమలుకై వీరు సాగిస్తున్న పోరాటం అధికారంలో ఉన్న వారి పట్ల విశ్వసనీయతను ప్రశ్నార్ధకం చేసున్నది. ప్రభుత్వాధినేత జగన్మోహన్ రెటడ్డి ఇచ్చిన హామీ, బోర్డు తీర్మానాలు, కోర్టు ఆదేశాలు కొందరికి అమలు కావు. అర్హతలు లేని జూనియర్లను ఏకంగా పర్మినెంటు చేసి, సీనియర్లను విస్మరించటం ధార్మిక సంస్థ టిటిడిలో ఎలా సాధ్యమెందన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి కానీ, గత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ప్రస్తుత ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఇఓ ధర్మారెడ్డి కానీ సమాధానం చెప్పలేక పోతున్నారు. దీని పూర్వాపరాలు తెలుసుకోవాలంటే వాస్తవం చదవాలి. సహజ న్యాయ సూత్రాలకు భిన్నంగా వ్యవహరించిన టిటిడి పెద్దలను ఏం చేయాలో సమాజం నిర్ణయించాలి. 2024 జనవరి 23 నాటికి వీరి దీక్షా కాలం 1153 రోజులు (3 సంవత్సరాల 2 నెలలు) పూర్తయింది. 30 సంవత్సరాల సర్వీసు కల్గిన టిటిడి అటవీ కార్మికులను పక్కన పెట్టి, 10 సంవత్సరాల బ్రేక్ ఆఫ్ సర్వీసు ఉన్నవారిని పర్మినెంటు చేశారు. 2005లో, 2011లలో టిటిడి యాజమాన్యం



సూచనమేరకు సొసైటీలు ఏర్పరచుకున్న అటవీ కార్మికులను కాదని 2013లో వచ్చిన జూనియర్లను పర్మినెంటు చేయటం ధర్మాన్ని కాపాడాల్సిన సంస్థ చేయాల్సిన పనేనా?! 2019లో మొత్తం 362 మంది కార్మికులకు టైం స్కేలు ఇవ్వాలని బోర్డు తీర్మానించింది. ఏకపక్షంగా 162 మంది జూనియర్లను పర్మినెంట్ చేసి మిగిలిన 200 మంది సీనియర్లకు టైం స్కేలు కూడా ఇవ్వకుండా కార్పొరేషన్‌లో బలవంతంగా కలిపేయటం ఏపాటి ధర్మం. కార్మికులకు జరిగిన అన్యాయంపై 'సిఐటియు సాగిస్తున్న పోరాటానికి ప్రజలందరూ మద్దతునివ్వాలని ఈ కార్మికులు కోరుతున్నారు. ధర్మాన్ని రక్షించండి ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుందని ప్రచారం చేసే తిరుమల-తిరుపతి దేవస్థానంలో అధర్మం పరాకాష్టకు చేరిందనటానికి ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలి. స్వామివారిని నమ్ముకుని పని చేస్తున్న స్వామి సేవకులకు ఇంత అన్యాయం చేయవచ్చా? కేవలం 'సిఐటియు' యూనియన్‌లో ఉన్నారన్న కక్షపూరితమైన వైఖరి తప్ప ఇందులో ఏ న్యాయం ఉందో ఏలికలు చెప్పలేకపోతున్నారు. 'నేను ఉన్నాను నేను విన్నానని' ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినప్పుడల్లా తమకు న్యాయం జరుగుతుందని పులకించిపోయిన టిటిడి అటవీ కార్మికులు తమకు జరిగిన అన్యాయంపై ప్రస్తుతం కుమిలి పోతున్నారు. అధికార పార్టీ నాయకులు కార్మికుల మధ్య చిచ్చుపెట్టి లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టించి కోర్టుల చుట్టూ, నాయకుల చుట్టూ తిరిగేట్టు చేస్తున్నారు. కోర్టు ఆదేశాలను అమలు చేయకపోగా ఈ పేద కార్మికులపై కోర్టులలో అప్పీలుకు వెళుతూ మీకు న్యాయం ఎట్లా జరుగుతుందో చుస్తామంటూ స్వయంగా ఐఎఎస్ లే కార్మికులతో వెటకారంగా మాట్లాడటం ఎక్కడి ధర్మం. అటవీ కార్మికులు కేవలం 200 కుటుంబాలే కావచ్చు. అధికార పార్టీ నాయకుల ఓట్ల రాజకీయంలో వీరి ఓట్లతో మనకు అవసరం ఏముందిలే! అన్న నిర్లక్ష్యం కావచ్చు. కానీ ప్రతిరోజూ పచ్చగా మనకు కనబడే తిరుమల కొండ వీరి కృషి ఫలితమే. తిరుమల కొండపై అడవులు తగలబడిపోతుంటే భారత సైన్యం కూడా హెలికాప్టర్ల ద్వారా మంటలను ఆర్పలేక చేతులెత్తేస్తే ఒళ్ళంతా గోతాలు చుట్టుకుని పచ్చని చెట్ల ఆకులు, మండలతో 'ఖాండవ దహనాన్ని' ఆర్పిన మొనగాళ్లు వీరు.

తిరుమల, తిరుపతిలో పచ్చదనానికి కృషి చేస్తున్న వీరిలో 12 మంది వివిధ కారణాలతో ఇప్పటికే మరణించారు. అత్యధికులు తమకు న్యాయం ఎప్పుడు జరుగుతుందన్న మానసిక క్షోభతో మరణించారు. 'ముదిమి' మీద పడటంతో కొందరు రిటైరయ్యారు. జీవితమంతా టిటిడి సేవలో గడిపి ఆఖరి దశలో వున్నా సాయం చేయని టిటిడి యాజమాన్య 'పాషాణ హృదయానికి' ఏ పేరు పెట్టగలమో ఆలోచించాలి. ముఖ్యమంత్రి హామీ బోర్డు తీర్మానం కోర్టు ఆదేశాలు ఇవేవీ అమలు కానపుడు నోరులేని పేదవారు ఏం చేయాలి? 'మీరిచ్చిన హామీలు అమలు చేయండి. మహాప్రభో' అంటూ 3 సంవత్సరాల 2 నెలలుగా వంతుల వారీగా కడుపు మాడ్చుకుని దీక్షలు చేస్తున్నారు. అయినా ఏలికలకు మనసు కరగటం లేదు. కార్మిక పక్షపాతినని చెప్పే కరుణాకర్ రెడ్డి గారు టిటిడి ఛైర్మన్ కాగానే అటవీ కార్మికుల పోరాటం సుఖాంతం అవుతుందని తిరుపతి నగర ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు భావించాయి. ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి 5 నెలలు కావస్తున్నా వీరి వైపు కన్నెత్తి కూడా చూడని వైనం ఆశ్చర్యపరుస్తున్నది. ఇక విధి లేక వీరి గోడు వినేవారు లేక అనివార్యమై అటవీ కార్మికులు ఈ నెల 27వ తేదీ నుంచి నిరవధిక నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు. మిగిలిపోయిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వీరు కోరుతున్నారు. మనసున్న ప్రతి మనిషి కార్మికుల ధర్మ పోరాటానికి అండగా నిలబడాలని చేతులు జోడించి వేడుకుంటున్నారు.

# సంతోష సూచిక లేని దేశంలో వికసిత భారత్ సాధ్యపడేనా ?




ఆర్థికాభివృద్ధి కంటే సంతోషం-ప్రేరిత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచన భూటాన్ రాజ్యం ప్రవేశపెట్టిన స్థూల జాతీయ ఆనందం భావనతో సమలేఖనం చేయబడింది. గ్రాస్ నేషనల్ హ్యాపినెస్ ఫ్రేమ్‌వర్క్ సంపూర్ణ శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది, కేవలం ఆర్థిక అంశాలు కాకుండా సామాజిక, పర్యావరణ సాంస్కృతిక కోణాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. ఆనందం-ప్రేరిత అభివృద్ధి నమూనా కోసం కేవలం ఆర్థిక వృద్ధిపై దృష్టి సారించడం వల్ల మెరుగైన శ్రేయస్సు జీవిత సంతృప్తికి దారితీయకపోవచ్చని మేధావుల అభిప్రాయం. ఆనందం-ప్రేరిత అభివృద్ధి నమూనా, ఆరోగ్యం, విద్య, జీవన నాణ్యత వంటి అంశాలపై దృష్టి సారిస్తూ పౌరుల శ్రేయస్సును కేంద్రంగా ఉంచుతుంది. వ్యక్తులు, సంఘాల జీవితాలను మెరుగుపరచడమే అభివృద్ధి యొక్క అంతిమ లక్ష్యం అని ఈ విధానం గుర్తిస్తుంది. తలసరి జిడిపి వంటి ఆర్థిక అభివృద్ధి చర్యలు ప్రజల జీవన నాణ్యత యొక్క పూర్తి చిత్రాన్ని చూపించలేవు. సంతోషం-ఆధారిత నమూనా మానసిక ఆరోగ్యం, పని-జీవిత సమతుల్యత సామాజిక సంబంధాల వంటి అంశాలను పరిగణిస్తుంది, ఇది శ్రేయస్సు యొక్క మరింత సమగ్రమైన అంచనాను అందిస్తుంది. ఆనందం శ్రేయస్సును నొక్కి చెప్పడం బలమైన సామాజిక సంబంధాలు సమాజ బంధాల అభివృద్ధికి దోహదపడుతుంది. సామరస్య సమాజానికి సామాజిక ఐక్యత చాలా ముఖ్యమైనది, విద్య, ఆరోగ్య సంరక్షణ నేరాల రేటుతో సహా అభివృద్ధి యొక్క వివిధ అంశాలను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. ఆనందంపై దృష్టి తరచుగా స్థిరమైన అభివృద్ధి పద్ధతులతో సమలేఖనం అవుతుంది. పర్యావరణ సామాజిక కారకాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా, ఈ నమూనా ఆర్థిక కార్యకలాపాల యొక్క దీర్ఘకాలిక పరిణామాలను పరిగణనలోకి తీసుకునే వృద్ధికి మరింత సమతుల్య స్థిరమైన విధానాన్ని ప్రోత్సహిస్తుంది. జిడిపి వంటి ఆర్థిక సూచికలు దేశం యొక్క పురోగతి యొక్క పరిమాణాత్మక కొలతను అందిస్తే, సంతోషం కొలమానాలు గుణాత్మక దృక్పథాన్ని అందిస్తాయి. ఆనందాన్ని కొలవడం అనేది ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో విధానాలు, చొరవల ప్రభావం గురించి అంతర్దృష్టులను అందిస్తుంది. ఆనందాన్ని నిర్వచించడం కొలవడం సంక్లిష్టమైనది, సాంస్కృతిక వైవిధ్యాలు శ్రేయస్సు యొక్క అవగాహనను ప్రభావితం చేయవచ్చు. అదనంగా, ఆర్థిక వృద్ధి అభివృద్ధి యొక్క ఇతర కోణాల మధ్య సమతుల్యతను సాధించడం చాలా అవసరం. ఆర్థికాభివృద్ధి కీలకమైనప్పటికీ, సంతోషం-ప్రేరిత అభివృద్ధి నమూనా సమగ్రపరచడం భారతదేశంలో శ్రేయస్సు పురోగతిని పెంపొందించడానికి మరింత సమగ్రమైన ప్రజల-కేంద్రీకృత విధానాన్ని అందిస్తుంది. వికసిత భారత్ 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యం, స్వతంత్రం యొక్క 100వ సంవత్సరం ప్రతిష్టాత్మకమైన ఉత్తేజకరమైన చొరవ. ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం అభివృద్ధి నమూనాల యూరో-కేంద్రీకృత స్వభావం గురించి చర్చ. భారతీయ జనాభా యొక్క విభిన్న అవసరాలు ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధికి మరింత సమగ్రమైన సందర్భోచిత-నిర్దిష్ట విధానాన్ని పరిగణనలోకి తీసుకోవడం చాలా కీలకం. ఆర్థికాభివృద్ధిని అతిగా నొక్కి చెప్పడానికి వ్యతిరేకంగా అభివృద్ధి అనంతర వాదుల వాదన సాంప్రదాయిక వృద్ధి-కేంద్రీకృత నమూనాల విస్తృత విమర్శతో సరిపోయింది. సమగ్ర శ్రేయ స్సు, సాంస్కృతిక వైవిధ్యం, పర్యావరణ సుస్థిరత, సమ్మిళిత వృద్ధి, భాగస్వామ్య పాలన, మానవాభివృద్ధి మరియు సమతుల్య పట్టణీకరణ వంటివి విక్షిత్ భారత్‌ను పునర్నిర్మించడంలో పరిగణనలోకి తీసుకోవలసిన అంశాలు. ఆర్థిక సూచికలకు అతీతంగా, అభివృద్ధి నమూనా పౌరుల మొత్తం శ్రేయస్సుకు ప్రాధాన్యతనివ్వాలి. ఇందులో ఆరోగ్యం, విద్య, సామాజిక ఐక్యత, సాంస్కృతిక పరిరక్షణ మరియు మానసిక క్షేమం వంటి అంశాలు ఉంటాయి. భారతదేశం సాంస్కృతిక వారసత్వంతో విభిన్నమైన దేశం. వివిధ ప్రాంతాలు సంఘాలు విభిన్న అవసరాలు ప్రాధాన్యతలను కలిగి ఉండవచ్చని గుర్తించి, అభివృద్ధి కార్యక్రమాలు ఈ వైవిధ్యాన్ని స్వీకరించి, సంరక్షించాలి. హరిత విప్లవం అవకాశాలను చేజిక్కించుకోవడం అనేది ఒక సానుకూల దశ, అయితే అభివృద్ధి ప్రణాళిక యొక్క అన్ని అంశాలలో స్థిరత్వం ఏకీకృతం చేయబడాలి. పర్యావరణ పరిరక్షణతో ఆర్థిక వృద్ధిని సాగించడం దీర్ఘకాలిక శ్రేయస్సు కోసం కీలకం. పోటీతత్వం ముఖ్యం , అభివృద్ధి అనేది సమాజంలోని కొన్ని వర్గాలను వదిలిపెట్టకూడదు. సమ్మిళిత వృద్ధి అంటే అభివృద్ధి యొక్క ప్రయోజనాలు జనాభాలోని అన్ని వర్గాలకు చేరేలా చేస్తుంది, అసమానతలు తగ్గించడం మరియు సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తుంది. పాలన సంస్కరణలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి యంత్రాంగాలను కలిగి ఉండాలి. సమ్మిళిత నిర్ణయాత్మక ప్రక్రియలు అన్ని సంఘాల గొంతులను వినిపించేలా, యాజమాన్యం, జవాబుదారీతనాన్ని పెంపొందించేలా చేస్తాయి. నిర్మాణాత్మక పరివర్తన, కార్మిక మార్కెట్లపై దృష్టి కేంద్రీకరించడం విద్య నైపుణ్యాభివృద్ధి వంటి మానవ అభివృద్ధి అంశాలను కూడా పరిగణించాలి. సుస్థిరమైన ఆర్థిక వృద్ధి సామాజిక పురోగతికి బాగా చదువుకున్న నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి అవసరం. పట్టణీకరణ అనేది నిర్మాణాత్మక పరివర్తనలో ఒక భాగమైనప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో వనరులు అవకాశాల కేంద్రీకరణను నిరోధించడానికి గ్రామీణాభివృద్ధితో సమతుల్యతను కలిగి ఉండాలి. అభివృద్ధిలో సాంస్కృతిక సామాజిక మూలధనం యొక్క విలువను గుర్తించడం పురోగతిని మరింత సమగ్రంగా అర్థం చేసుకోవడానికి దోహదపడుతుంది. ఇందులో సాంస్కృతిక వారసత్వం, సామాజిక సంబంధాలు మరియు సమాజ బంధాల పరిరక్షణ ఉంటుంది. వికసిత్ భారత్‌ను రీఇమేజిన్ చేయడం అనేది అట్టడుగు వర్గాలు, పర్యావరణవేత్తలు, సాంస్కృతిక నిపుణులు సామాజిక శాస్త్రవేత్తలతో సహా వివిధ వర్గాలకు చెందిన దృక్కోణాలను పరిగణనలోకి తీసుకునే విస్తృత అవగాహన కలిగి ఉండాలి. మరింత సమగ్రమైన, సందర్భోచిత-నిర్దిష్ట విధానాన్ని చేర్చడం ద్వారా, భారతదేశం ఆర్థిక శ్రేయస్సును సాధించడమే కాకుండా స్థిరమైన, సాంస్కృతికంగా సున్నితమైన పద్ధతిలో దాని పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరిచే అభివృద్ధి నమూనా వైపు ప్రయత్నించవచ్చు.

# చిన్నారుల ఆటపాటలతో కళ కళలాడుతున్న అంగన్వాడీ కేంద్రాలు



గుడ్లవల్లేరు ప్రజాపాలన : అంగన్వాడీ కేంద్రాలు తెరచుకోవడంతో చిన్నారుల ఆటపాటల ప్రీ ప్రైమరీ తరగతులతో కళకళ లాడాయి. 43రోజుల సమ్మె అనంతరం ప్రభు త్వ హామీ, సమ్మె విరమణతో మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు విధులు చేపట్టారు. దీంతో సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కేంద్రాల తాళాలను బుధవారం అందచేయడంతో గుడ్లవల్లేరు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు తెరుచుకున్నాయి. గత 43 రోజులుగా అపరిశుభ్రంగా వున్న కేంద్రాలను తొలుత కార్యకర్తలు, సహాయకులు పరిశుభ్రపరిచారు. అనంతరం చిన్నారులను తీసుకుని వచ్చిన తల్లిదండ్రులు, గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్ల సాధనపై ఆనందం వ్యక్తం చేశారు. అలాగే మా మహిళల, చిన్నారుల ఆహార, ఆరోగ్య పోషణకు అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పడే కష్టానికి తగిన ఫలితం దక్కాలని, అది సాకారం అయ్యేంతవరకూ మా సహకారం, మద్ధతు ఎల్లప్పుడూ వుంటుందని, ప్రభుత్వం సహకరించాలని మహిళలు కోరారు. ప్రభుత్వ హామీ, లబ్ధిదారుల ప్రోత్సాహానికి సంతోషం వ్యక్తం చేసిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు మరింత ఉత్సాహంగా విధులు నిర్వర్తించేందుకు సమాయత్తం అయ్యారు.



# నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి.. కొవ్వూరు నియోజకవర్గ పరిశీలకులు రాజీవ్ కృష్ణ



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ పరిశీలకులు ,ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ, కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమితులైన తలారి వెంకట్రావు ల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలకు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా రాజీవ్ కృష్ణ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూట డబ్బై ఐదు నియోజక వర్గాల్లో మన పార్టీ విజయకేతనం ఎగరవేయాలనే సంకల్పంతో కొన్ని నియోజకవర్గాల్లో మార్పులు చేశారు ఆమార్పుల ఫలితంగా ఈ నియోజకవర్గ యం.ఎల్.ఏ ని గోపాలపురం, గోపాలపురం యం.ఎల్.ఏ ని కొవ్వూరు కి మార్చడం జరిగింది అని, మనమంతా సమిష్టిగా కృషి చేసి రెండు నియోజకవర్గాలను గెలిపించాలని కోరారు, కొవ్వూరు ఇంచార్జి తలారి వెంకట్రావు మాట్లాడుతూ గతంలో వనితమ్మను ఏవిధంగా ఆదరంచి గెలిపించారో అదే విధముగా జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రి గా నన్ను కొవ్వూరు యం.ఎల్.ఏ గా గెలిపించాలని,ఇప్పటివరకు క్రింది స్థాయిలో కొన్ని,కొన్ని మనస్పర్ధలు ఉన్నాయి అని వాటిని ప్రక్కన పెట్టి అందరూ కలిసి కట్టుగా ఉండి జగనన్నను రెండవ సారి ముఖ్యమంత్రి ని చేయాలని ఆయన అన్నారు, ఈకార్యక్రమంలో మూడు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వకార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామంలో "గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ప థకాలను వివరిస్తూ – ప్రజల సమస్యలను శాసనస భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అ డిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి ఒక్కరికి మంచి చేయాలనే సంకల్పం తో పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుం దని.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఇం టి ముందుకే ప్రభుత్వ పరిపాలన –ప్రభుత్వ సేవలు తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో వివక్ష, లంచాలు లేకుండా ముఖ్యమంత్రి వైయస్ జగన్ అం దిస్తున్న పాలన తీరుపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తు న్నారని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్ర జల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తండ్రి వైయస్ రాజశేఖర రెడ్డి కంటే మరో రెండు అడుగులు ముం దుకు వేసి ప్రజా సంక్షేమ పాలనను అమలు చేసి మం చి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ పేరు తెచ్చుకున్నా రని కొనియాడారు. . ప్రజల మద్దతుతోనే మరోసారి విజయఢంకా మోగిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చే శారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాలంటీర్లు,స చి వాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కేశినేని చిన్నికి ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు



జగ్గయ్యపేట జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి: తెలు గుదేశం పార్టీ నాయ ుకులు విజయవాడ పార్ల మెంటు నియో జకవర్గం ఇంచార్జ్ కేశినేని శివనాథ్ చిన్ని పట్ట ణానికి విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీమంత్రి నెట్టెం రఘురాం మాజీ ఎమ్మె ల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తదితరులు ఆయ నకు ఘన స్వాగతం పలికారుతాతయ్య నివాసంలో కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం ఎన్టీ ఆర్ సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన ని వాళులర్పించారుఈ సందర్భంగాచిన్ని మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో ఏడు నియోజకవర్గాలు తెలుగుదే శం పార్టీని గెలిపించి చంద్రబాబునాయుడుకి బహు మతిగా అందజేస్తామని తెలిపారుఇప్పటికే వైఎస్ఆ ర్సిపి 90% ఖాళీ అయిందని పలు నియోజకవర్గాల్లో ఇన్చార్జీలు కూడా టచ్ లో ఉన్నారని కేశినేని చిన్ని తెలిపారుఈకార్యక్రమంలో ఆచంట సునీత, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జొ న్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పా ల్గొన్నారు

# ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై భారీ ఆశలు

ప్రజాపాలన ప్రతినిధి : దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో నిరుద్యోగం ప్రధానమైంది. దీని కారణంగానే యువతలో అసహనం అసంతృప్తి పెరిగిపోతోంది. ప్రైవేటు సెక్టార్‌లో మంచి ఆఫర్లు ఉన్నప్పటికీ దానికి సరిపడా స్కిల్స్ లేకపోవడంతో ఉద్యోగ వేటలో చాలా మంది యువత వెనకుబడుతున్నారు. ఈ మధ్య కాలంలో ఉద్యోగాలు చేయడం కంటే ఏదో బిజినెస్, వ్యాపారం పెట్టుకొని పది మందికి ఉద్యోగం కల్పించాలనే ఆలోచన ఎక్కువమందిలో కనిపిస్తోంది. ఈ కారణాలు బడ్జెట్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టేలా చేస్తున్నాయి. ఎన్నికల ఏడాదిలో పెట్టే బడ్జెట్ ఎప్పుడూ పెద్ద ఇంపాక్ట్ చూపదు. కానీ మారిన పరిస్థితులు, రాజకీయ సమీకరణాల కారణంగా బడ్జెట్‌పై అంచనాలు పెరిగిపోతున్నాయి. ఉద్యోగ కల్పన, నైపుణ్యాల అభివృద్ధి, ఆంట్రెపెన్యూర్‌షిప్ ఇలాంటి వాటిపై జెడ్ జనరేషన్ భారీగా ఆశలు పెట్టుకుంది.ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్న సెక్టార్లపై ఈసారి తాత్కాలిక బడ్జెట్ దృష్టి పెట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. నిరుద్యోగత పెరిగిపోతున్న టైంలో వారికి సరైన దారి చూపేందుకు వీటిపై ప్రభుత్వం దృష్టి పెట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. అలాంటి సెక్టార్లకు ప్రొడెక్షన్ లింక్డ్ ఇన్సెటివ్ స్కీమ్ ద్వారా చేయూత ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలు కల్పించే గార్మెంట్స్, జ్యూవెలరీ, హ్యాండిక్రాఫ్ట్స్ లాంటి విభాగాలకు పీఎల్ఐ స్కీమ్‌లు మరింతగా ఇంప్లిమెంట్ చేయనున్నారు. ప్రస్తుతం స్కీమ్‌లో 14 విభాగాలు ఉన్నాయి.

అందులో చాలా వరకు అనుకున్న స్థాయిలో ఉద్యోగాల కల్పన చేయలేక పోతున్నాయి. అందుకే వాటిలో మార్పులు చేర్పులు ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా మహిళల ఆదాయం పెంచేందుకు పీఎల్ఐ స్కీమ్ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ స్కీమ్‌లో ఉన్న కంపెనీల్లో చాలా వరకు ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యాయి.




అందుకే వీటిని రివైజ్ చేసి మరికొన్ని సెక్టార్లను ఇందులో చేర్చనున్నారు. లెథర్, గార్మెంట్, జ్యూవెలరీ, హ్యాండీక్రాఫ్ట్ లాంటి భారీగా ఉద్యోగాలు అందించే విభాగాలను చేరిస్తే పథకం అసలు లక్ష్యం నెరవేరు తుందని నిపుణులు సూచిస్తున్నారు. కరోనా తర్వాత వర్క్ కల్చర్ పూర్తిగా మారిపోయింది. చాలా కంపెనీలు రిమోట్ పనికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. దీన్ని దృష్టి పెట్టకొని కూడా కొన్ని వెసులుబాటులు కల్పించాల్సి ఉంటుందని నిపుణులు, యువత ఆలోచనగా ఉంది. అదే టైంలో ఫ్రీలాన్స్ ఉద్యోగాలపైవు కూడా యువత దృష్టి పెట్టింది. దీని వల్ల కూడా ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వగలిగితే మంచిదని అంటున్నారు. భారీగా పెరిగిపోతున్న ఇంటి కనుగోలు అంశంపై కూడా దృష్టి పెట్టాలని యువత కోరుకుంటోంది. ప్రస్తుతం ఉన్న ఫైనాన్స్ పొజిషన్‌లోనే ప్రభుత్వ సాయంతో ఇంటిని కొనుక్కోవాలని ఆశిస్తోంది. రియల్ఎస్టేట్ నుంచి కూడా కొన్ని అభ్యంతరాలు ఉన్నాయి. ఓ ప్రాజెక్టు ప్రారంభించాలంటే... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 30కిపైగా అనుమతులు కావాల్సి ఉంది. దీని కారణంగా ప్రాజెక్టు ఆలస్యమై రేట్లు పెరిగిపోతున్నాయని వారి వాదన. దీనికి ఒక సింగిల్ విండో సిస్టమ్ ఉంటే కచ్చితంగా ఇన్‌టైంలో అనుమతులు వస్తాయని చెబుతున్నారు. అందరికీ ఇళ్లు అనే కాన్సెప్టులో దీన్ని ఆలోచించి త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని యువతరం అభ్యర్థిస్తోంది. ముఖ్యం గా జనరేషన్ జెడ్‌లో ఈ బడ్జెట్‌పై భారీ అంచనాలో ఉన్నాయని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు. ఉద్యోగ కల్పన, విద్యాసంస్కరణలు, పన్ను రాయితీపై అంశాలపై వీళ్ల ఫోకస్ ఎక్కువగా ఉందని చెబుతున్నారు. 2000 తర్వాత పుట్టిన వారిని జెడ్ జనరేషన్ అంటారు. ఈ జెడ్ జనరేషన్ టెక్నికల్ సావీగా ఉంటారు. జీవితంపై క్లారిటీతో సమాజం పట్ల పూర్తి అవగాహనతో ఉంటారు. ప్రపంచ జనాభాలో వీళ్లదే పైచేయి. సుమారు 45 నుంచి 50 శాతం వరకు జనరేషన్ జెడ్ ఉంటారని లెక్కలు చెబుతున్నాయి. అందుకే ప్రభు త్వాలు తీసుకుంటున్న పాలసీలు వీళ్లను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం లేఆఫ్‌ల దశ నడుస్తోంది. గతేడాది కార్పొరేట్ ఉద్యోగాల్లో భారీగాకోతలు పడ్డాయి. ఈ ఏడాది కూడా అంతకు మించి ఉంటాయన్న టాక్ నడుస్తోంది. ఇలాంటి టైంలో వాటికి అడ్డుకట్ట పడేలా ప్రభుత్వం చర్యలు ఉండాలని ఆశిస్తోందీ జనరేషన్. అందుకే బడ్జెట్‌లో అద్భుతాలు ఉండాలని కోరుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో విద్య చాలా భారంగా మారిపోతోంది. ఓ దశ దాటి తర్వాత చదవాలని యువతరానికి ఉన్నప్పటికీ చదివించే స్థాయిలో పేరెంట్స్ ఉండటం లేదు. ఆర్థిక కమిట్‌మెంట్స్‌లో పై చదువులు చదవలేక ఏదో జాబ్‌లో సెటిల్ అయిపోతున్నారు. అందుకే అలాంటి వారికి వెసులుబాటు కలిగేలా విద్యారుణాలపై కరుణించాలని ఆశిస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో విద్యకు ఇచ్చే కేటాయింపులు పెంచాలని కోరుతున్నారు. విద్యాసంబంధిత వస్తుసేవలపై జీఎస్టీ స్లాబ్స్ విషయంలో కూడా కాస్త కనికరించాలని కోరుతున్నారు.























కావలెను

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# రోజా సొంత పార్టీ శ్రేణులు టార్గెట్!

విజయవాడ, జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి : వైసీపీలో మంత్రి రోజాకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోంది. ఆమెను సొంత పార్టీ శ్రేణులు టార్గెట్ చేసుకుంటున్నాయి. సరిగ్గా ఎన్నికల ముంగిట తమ స్వరం వినిపిస్తున్నారు. ఏకకాలంలో ముప్పేట దాడి చేస్తుండడంతో.. రోజా వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం పెరుగుతోంది. ఈ ఎన్నికల్లో ఆమెకు టికెట్ లేదన్న ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. కానీ తనకు టికెట్ తప్పకుండా లభిస్తుంది అన్న ధీమాతో రోజా ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే రోజాను టార్గెట్ చేసుకొని నగిరి నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేస్తుండడం సంచలనం కలిగిస్తోంది. ఇదంతా రోజాకు టిక్కెట్ ఎగ్గొట్టేందుకు జరుగుతున్న ప్రయత్నమని ప్రచారం జరుగుతోంది. పుత్తూరు మున్సిపాలిటీకి చెందిన ఓ మహిళా దళిత కౌన్సిలర్ తిరుపతిలో రోజాకు వ్యతిరేకంగా ప్రెస్ మీట్ పెట్టారు. మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తామని డబ్బులు తీసుకున్నారని.. కానీ రోజా ఇవ్వలేకపోయారని ఆరోపణలు చేశారు. కనీసం తీసుకున్న డబ్బులు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి సంబంధించిన



కొన్ని వీడియోలను సైతం ప్రదర్శించడం విశేషం. ప్రస్తుతం ఈ వీడియోలే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు చిత్తూరు జడ్పీ సమావేశంలో నగిరి నియోజక వర్గానికి చెందిన జడ్పిటిసిలు మంత్రి రోజా తీరుపై మండిపడ్డారు. అభివృద్ధి పనులకు సంబంధించి సహకరించడం లేదని ఆరోపణలు చేశారు. ఆమెకు మరోసారి నగిరి టిక్కెట్ ఇస్తే ఓడిస్తామని కూడా ఛాలెంజ్ చేశారు. వాస్తవానికి మంత్రి రోజా వ్యవహార శైలి సొంత పార్టీ శ్రేణులకే మింగుడు పడడం లేదు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులతో ఆమెకు గిట్టడం లేదు. నియోజకవర్గంలోని ఏ ఒక్క నేతతో ఆమెకు సంబంధాలు ఉండవు. దీంతో ఆమె అభ్యర్థిత్వాన్ని ఎక్కువ మంది నేతలు వ్యతిరేకిస్తున్నారు. పైగా అసమ్మతి నేతలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహం ఉంది. చాలామంది రోజాతో పని లేకుండానే మంత్రి పెద్దిరెడ్డితో పనులు చేయించుకుంటున్నారు. పుత్తూరు 17వ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి తాజాగా ఆర్కే రోజాపై తీవ్ర ఆరోపణలు చేశారు. పుత్తూరు మున్సిపల్ చైర్మన్ పదవి కోసం రోజా డబ్బు డిమాండ్ చేశారని ఆరోపించారు. రోజా తనను రూ.70 లక్షలు డిమాండ్ చేశారని.. చివరికి తాను రూ.40 లక్షలు ఇచ్చానని ఆరోపించారు. మంత్రి రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి పంపించిన వ్యక్తికి తాను మూడు విడతల్లో రూ.40 లక్షలు ఇచ్చినట్లు వెల్లడించారు. ఆఖరికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వకపోగా.. డబ్బులు కూడా తిరిగి ఇవ్వడం లేదని భువనేశ్వరి ఆరోపించారు. మరోవైపు, చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అనంతరం వడమాల పేట, నింద్ర జడ్పీటీసీలు మురళీధర్ రెడ్డి, మల్లేశ్వరి మంగళవారం మీడియాతో మాట్లాడారు. మంత్రి రోజా గురించి చెబుతూ తమ ఆవేదనను వెలిబుచ్చారు. కక్ష సాధింపుతో రోజా తమను ఇబ్బందులకు గురి చేశారని.. ఆఖరికి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులకు కేటాయించిన జడ్పీ నిధులకు రోజా ప్రొసీడింగ్స్ ఇవ్వకుండా చేస్తున్నారని అన్నారు. భవనాలు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు జడ్పీటీసీలకు ప్రత్యేక గదులు కేటాయించలేదని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు జరుగుతున్న అన్యాయాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఛైర్మన్‌ను నిలదీశామని వడమాల పేట, నింద్ర జడ్పీటీసీలు జడ్పీటీసీలు మాట్లాడారు. సరిగ్గా వైసిపిలో అభ్యర్థులను మార్చుతున్న క్రమంలోనే రోజాను టార్గెట్ చేసుకుంటూ నగిరి వైసీపీ ప్రజాప్రతినిధులు రచ్చ చేస్తుండడం విశేషం. గత ఎన్నికల్లో సైతం ఆమె స్వల్ప మెజారిటీతో బయటపడ్డారు. ఈసారి మాత్రం ఆమెకు ఓటమి తప్పదని సంకేతాలు వస్తున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో సొంత పార్టీ శ్రేణులు సైతం హెచ్చరిస్తుండడంతో హై కమాండ్ పునరాలోచనలో పడే అవకాశం ఉంది. నగిరి నియోజకవర్గ టికెట్ ఎట్టి పరిస్థితుల్లో రోజాకు దక్కదని వైసీపీ శ్రేణులు ప్రచారం చేస్తున్నారు. కానీ రోజా మాత్రం జగన్ పై విధేయత కనబరుస్తూనే తప్పకుండా తనకే టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి అధినేత జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## బాలికలు అప్రమత్తంగా మెలగాలి




నరసాపురం, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని భాష్యం స్కూలులో వనితా క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, కాపు వనితా క్లబ్ రీజినల్ ఛైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేడు సమాజంలో బాలికలు అత్యంత జాగురూకతతో మెలగాలని అన్నారు. ముఖ్యంగా బాలికలు చెడు స్పర్శకు దూరంగా ఉండాలని చరవాణిలకు బానిసలు కాకుండా చూసు కోవాలని ఆమె ఉద్బోధించారు. ప్రతి వ్యక్తికి మంచి నడవడిక, మంచి వ్యక్తిత్వం ఉన్నరోజున ఉన్నత స్థానానికి చేరుకుంటారని ఆవిధంగా ప్రతి బాలిక ముందుకు వెళ్ళిన రోజున బాలికా దినోత్సవానికి ఒక అర్థం చేకూరుతుందని డాక్టర్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, వనితా క్లబ్ అధ్యక్షురాలు పుప్పాల ఉమామహేశ్వరి, కార్యదర్శి బండి స్వర్ణలత, కోశాధికారి రంగినీడి భరణి, తోట భారతి, పుప్పాల ఉషాకమల, శశికళ, తోట అరుణ, ఝాన్సీ, వెంకటరమణ, సుంకర రాజకుమారి మరియు పాఠశాల విద్యార్థినిలు, ఆధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# మందిరానికి కేజీల కొద్దీ బంగారం విరాళం



అయోధ్య ప్రజాపాలన ప్రతినిధి: దాదాపు 500 ఏళ్ల తరువాత అయోధ్యలో రామయ్య కొలువుతీరాడు. భారతదేశంతో పాటు విదేశాలలోని భక్తులు సైతం చారిత్రాత్మక ఘట్టాన్ని లైవ్ స్ట్రీమింగ్లో వీక్షించారు. దేశ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట అభిజిత్ లగ్నం ముహూర్తంలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగింది. జన్మభూమిలో రాముడు కొలువు దీరాలని భావించి రోజువారీ కూలీల నంచి కుబేరుల వరకు దేశ విదేశాల్లోని భక్తులు అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి తమ వంతుగా విరాళం ప్రకటించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి భూరి విరాళం సూరత్కు చెందిన వజ్రాల వ్యాపారి అందించారు. వి దిలీప్ కుమార్ అనే డైమండ్ బిజినెస్ మ్యాన్ కుటుంబం రామయ్యకు తన వంతుగా 101 కేజీల బంగారాన్ని విరాళం ఇచ్చారు. ఆలయంలో నిర్మించిన తలుపులకు బంగారం పూత పూయడం తెలిసిందే. అయితే మార్కెట్లో ఉన్న ధర ఆధారంగా చూస్తే.. వజ్రాల వ్యాపారి దిలీప్ కుమార్ ఫ్యామిలీ రామాలయానికి దాదాపు రూ.68 కోట్లు రామ మందిరం ట్రస్టుకు విరాళం అందించినట్లు తెలుస్తోంది. రామయ్య గుడి నిర్మాణానికి వచ్చిన భారీ విరాళం ఇదే. అయోధ్య రామ మందిర నిర్మాణానికి రెండో అతిపెద్ద విరాళాన్ని ఆధ్యాత్మిక గురువు మొరారీ బాపు అందించారు. రామ మందిరం కోసం మొరారీ బాపు రూ. 11.3 కోట్లను అందించారు. అమెరికా, బ్రిటన్, కెనడాలోని తన అనుచరుల విరాళాల ద్వారా నిధులు 8 కోట్లు రూపాయలు జమకూర్చినట్లు సమాచారం. సూరత్ కు చెందిన మరో వజ్రాల వ్యాపారి గోవింద్ భాయ్ ఢోలాకియా రూ.11 కోట్లు విరాళం ఇచ్చారు. శ్రీ రామకృష్ణ ఎక్స్పోర్ట్స్ వ్యవస్థాపకుడే ఈ డోలాకియా. యూపీకి చెందిన ఒక వ్యక్తి రామాలయం నిర్మాణానికి అప్పుడు చేశాడు. అయోధ్యలో రామ జన్మభూమిలో కొలువు తీరనున్నడంతో ఆ వ్యక్తి కోటి రూపాయల విరాళం ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. అందుకోసం 16 ఎకరాల పొలాన్ని అమ్మేయగా రూ.85 లక్షలు వచ్చింది. మిగతా 15 లక్షలను అప్పుగా తీసుకొచ్చి మరీ మొత్తం రూ.1కోటి విరాళం అందించినట్లు సమాచారం.

# వెలుగొండ ప్రాజెక్ట్ లో ముగిసిన కీలక ఘట్టం




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండో టన్నెల్ లో కీలక ఘట్టం ముగిసింది. రెండో సొరంగం తవ్వకం పనులు పూర్తయ్యాయి. టన్నెల్ బోరింగ్ మెషిన్ ద్వారా రెండు టన్నెల్స్ నిర్మాణాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్ ) పూర్తి చేసింది. ఆసియా ఖండంలో అత్యంత పొడవైన సొరంగాలను పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. ఈ ప్రాజెక్ట్ టన్నెల్స్ తవ్వకం 15 ఏళ్ల కిందట ప్రారంభమైంది. 2020లో తొలి టన్నెల్ లో 3. 6 కిలోమీటర్లు, రెండో టన్నెల్ లో ఏడున్నర కిలోమీటర్ల పనులు చేపట్టిన ఎంఈఐఎల్ విజయవంతంగా పూర్తి చేసింది. టన్నెల్స్ తవ్వకాన్ని పూర్తి చేసిన అధికారులు, కాంట్రాక్టు సంస్థ, సిబ్బందిని ప్రభుత్వం అభినందించింది. మేఘా ఇంజనీరింగ్ అండ్ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ తొలి టన్నెల్ ను 2021 జనవరి నెలలో పూర్తి చేసింది. 13 నెలల్లోనే మూడున్న కిలోమీటర్ల తవ్వకం పనులు పూర్తి చేసి ఈ టన్నెల్ ను పూర్తి చేసింది. తొలి టన్నెల్ పనులు ప్రారంభమైన 12 సంవత్సరాల తరువాత అతిపెద్ద విషయం ఇది. రెండో టన్నెల్ లో ఏడున్నర కిలోమీటర్ల తవ్వకం పనులను టి బి ఎం ద్వారా ఆ సంస్థ మంగళవారం పూర్తి చేసింది. ప్రకాశం జిల్లా దోర్నాల సమీపంలోని కొత్తూరు నుంచి నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం ప్రాజెక్ట్ ఎగువ భాగంలోని కొల్లం వాగు వరకు రెండు టన్నెల్స్ తవ్వకం పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జల వనరుల శాఖ చేపట్టింది. తొలి టన్నెల్ ఏడు దయా మీటర్ల వ్యాసార్థంతో, రెండో టన్నెల్ 9.2 దయా మీటర్ల వ్యాసార్థంతో తవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో టన్నెల్ పొడవు 18. 82 కిలోమీటర్లు. తొలి టన్నెల్ నుంచి మూడు వేల క్యూసెక్కులు, రెండో టన్నెల్ నుంచి 8500 క్యూసెక్కులు చొప్పున రోజుకు ఒక టీఎంసీ నీటిని తరలించేలా వీటిని డిజైన్ చేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రెండో టన్నెల్స్ పనులను మేఘా సంస్థ చేపట్టింది. తొలి టన్నెల్ పనులు చేపట్టిన 13 నెలల కాలంలో మిగిలిన 3. 6 కిలోమీటర్ల తవ్వకాన్ని సంస్థ పూర్తి చేసి బ్రేక్ త్రూ సాధించింది. ఈ టన్నెల్స్ పూర్తి అయ్యి శ్రీశైలం జలాశయం నుంచి నీటి తరలింపు ప్రారంభమైతే ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంతో పాటు, నెల్లూరు, కడప జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ప్రకాశం జిల్లాలో 3. 5 లక్షల ఎకరాలు, నెల్లూరు లో 80 వేల ఎకరాలు, కడప జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు వెలుగొండ ప్రాజెక్ట్ వల్ల లభిస్తుంది.

# సమ్మె విరమణలో ప్రభుత్వం సక్సెస్

విజయవాడ, జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి : ఏపీలో అంగన్వాడీలు సమ్మె విరమించారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటి ఇవ్వాలని తదితర డిమాండ్లతో గత 42 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేపట్టారు. ఒకానొక దశలో ప్రభుత్వం ఎస్మా ప్రయోగించింది. నిన్న సాయంత్రం లోపు విధుల్లో చేరాలని డెడ్ లైన్ విధించింది. లేకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఈ తొలగింపునకు సంబంధించి కలెక్టర్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీలపై ఒత్తిడి పెరిగింది. ఒక్క రూపాయి వేతనం పెంచకుండానే అంగన్వాడీలతో ప్రభుత్వం సమ్మె విరమింపజేసింది. సోమవారం రాత్రి మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అంగన్వాడి సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఇవి సఫలం కావడంతో సమ్మె విరమిస్తున్నట్లు అంగన్వాడీ సంఘాల ప్రతినిధులు ప్రకటించారు. అయితే జూలైలో వేతనాలు పెంచుతామని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వడం విశేషం. మరో రెండు నెలల్లో వైసీపీ ప్రభుత్వ పదవీకాలం పూర్తవుతుంది. ఎన్నికలు జరిగిన తర్వాత కొత్త ప్రభుత్వం కొలువుదీరుతుంది. కొత్త ప్రభుత్వం తరపున వైసీపీ సర్కార్ హామీ ఇవ్వడం ఏమిటి అన్న ప్రశ్న



ఉత్పన్నమవుతోంది. అటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో.. అంగన్వాడీ వర్కర్ కు రూ.1.20 లక్షలు, హెల్పర్ కు రూ.60 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మట్టి ఖర్చుల కోసం రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చింది. 42 రోజుల సమ్మె కాలానికి వేతనం ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేసులు ఎత్తివేస్తామని కూడా హామీ ఇచ్చింది. అయితే ప్రధాన డిమాండ్ గా ఉన్న జీతాల పెంపు విషయంలో మాత్రం ప్రభుత్వం మొండి చేయి చూపింది. జూలై నుంచి వేతనాలు పెంచుతామని చెప్పుకొచ్చింది. అయితే ఒత్తిళ్ల మూలంగానే అంగన్వాడీలు వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. వారికి అనేక రకాల ఒత్తిళ్లు, బెదిరింపులకు గురిచేసి సమ్మెను విరమింప చేశారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగిన 70000 మంది అంగన్వాడి మహిళలపై వేటు వేశారు. కలెక్టర్లకు సోమవారం ఎక్కడికక్కడే ఉత్తర్వులు ఇప్పించారు. కొంతమందికి తొలగింపు పత్రాలను కూడా అందించారు. ఈనెల 25 నుంచి కొత్త నియామకాలు చేపట్టేందుకు నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. 26న దరఖాస్తులు స్వీకరించి.. 31 లోపు ప్రక్రియ ముగిసేలా కసరత్తు కూడా ప్రారంభించారు. ఈ పరిణామాలతో అంగన్వాడీలు ఆందోళనకు గురయ్యారు. సమ్మె విరమణ శ్రేయస్కరమని భావించారు. అంగన్వాడీలకు బలవంతపు సమ్మె విరమణలో ప్రభుత్వం సక్సెస్ అయ్యింది. గత 42 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్న సీఎం జగన్ పెద్దగా పట్టించుకోలేదు. ఆ సంఘాల ప్రతినిధులను పిలిచి మాట్లాడలేదు. గత ఎన్నికలకు ముందు జగన్ అంగన్వాడీలకు చాలా రకాల హామీలు ఇచ్చారు. తాను అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కంటే రూ.1000 అదనంగా జీతం చెల్లిస్తానని చెప్పుకొచ్చారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు ఇతరత్రా రాయితీలు కల్పిస్తానని కూడా హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సంగతి మరిచిపోయారు. గత 42 రోజులుగా సమ్మెబాట పట్టినా పట్టకుండా వ్యవహరించారు. రాజకీయ కార్యకలాపాల్లో మునిగితేలారే కానీ.. అంగన్వాడీలతో చర్చలకు ఇష్టపడలేదు. దీంతో సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని రకాల బెదిరింపులకు దిగి.. అంగన్వాడీలతో సమ్మె విరమింపచేశారు.

# లావు రాజీనామాతో నాగార్జున యాదవ లైన్ క్లియర్

గుంటూరు,జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి : నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఎంపీ పదవికి, వైసీపీకి రాజీనామా చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ సీటు ఇవ్వకపోవడంతో ఆయన వైసీపీకి గుడ్ బై చెప్పారు. లావు శ్రీకృష్ణదేవ రాయలు బయటకు వెళ్లిపోవ డంతో... మరో యువనేతకు నర్సరావుపేట సీటు కన్ఫామ్ అయిందా ? నమ్మినబంటుగా ఉన్న ఆ నాయకుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. నర్సరావుపేట పార్లమెంట్ నుంచి వచ్చే ఎన్నికల్లో యనమల సాయి నాగార్జున యాదవ్ పోటీ చేస్తారని వైసీపీ నేతలు చర్చించుకుం టున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ంగా అమలు చేస్తున్న నాడు-నేడు తీరును పర్యవేక్షించడానికి... ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పాఠశాల విద్యా శాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కార్యకలాపాలను కొనసాగిస్తోంది. గతేడాది యనమల సాయి నాగార్జున యాదవ్ ను ఈ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా నియమించింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నర్సరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం చాలా కీలకం. ఈ లోక్ సభ సీటులో ఎలాగైనా విజయం సాధించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. అందులో భాగంగానే సిట్టింగ్ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు సీటు నిరాకరించారు. ఆయనకు గుంటూరు ఇస్తామని చెప్పడంతో పార్టీని వీడారు. నర్సరావుపేట స్థానం నుంచి యనమల సాయి నాగార్జున యాదవ్ ను బరిలోకి దించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో బీసీ ఓటర్ల జనాభా ఎక్కువగా ఉంది. అయితే పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి ఓసీలు పోటీ చేస్తున్నారు. దీనికి చెక్ పెడుతూ...బీసీ సామాజిక వర్గానికి నాగార్జున యాదవ్ కు టికెట్ కన్ఫాం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తే...వాటికి కౌంటర్ ఇవ్వడంలో నాగార్జున యాదవ్ ముందుంటారు. కొన్ని సమయాల్లో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడానికి ఏ మాత్రం వెనుకాడరు. దీనికి తోడు జగన్మోహన్ రెడ్డి ఎలా చెబితే అలా వింటారు. అందుకే నాగార్జున యాదవ్ ను నర్సరావుపేట నుంచి బరిలో దించాలని సీఎం భావిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గతేడాది నాగార్జున యాదవ్ వివాహానికి వెళ్లి ఆశీర్వదించారు. వయసులో చాలా చిన్నవాడైనప్పటికీ.... మంచి వాగ్ధాటి ఉన్న నేతగా జగన్ దృష్టిలో పడ్డారు నాగార్జున యాదవ్. గుంటూరుకు చెందిన ఆయన...పీహెచ్‌డీ చేశారు. తల్లిదండ్రుల తరపు బంధువులు నరసరావుపేట లోక్ సభ నియోజకవర్గం పరిధిలో ఉన్నారు. యాదవుల ఓట్లు కూడా భారీగా ఉండటంతోనే ఎంపీ స్థానానికి నాగార్జున యాదవ్ అయితే బాగుంటుందని సీఎం జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాల లెక్కలు వేసుకున్న తర్వాతే...బీసీలకు సీటు కన్ఫాం చేసినట్లు తెలుస్తోంది. దీని తోడు బీసీలకు ప్రాధాన్యత కల్పించే ఉద్దేశంతో నరసరావుపేట స్థానాన్ని అతనికి కేటాయించాలని జగన్ నిర్ణయించుకున్నట్టు సమాచారం. దీనిపై నాగార్జున యాదవ్ ను సీఎం జగన్మోహన్ రెడ్డి ముందుగానే ప్రిపేర్ చేశారన్న ప్రచారం జరుగుతోంది.

